



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 25-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 298 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# వైకాపా బంద్ పాక్షికం..



ప్రత్యేక హోదా కోరుతూ శాంతియుతంగా బంద్‌ను పాటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి విశాఖ హార్బర్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. అరెస్ట్ ఆయన వారిలో వైస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, సమన్వయకర్తలు వంశీకృష్ణ శ్రీనివాస్, కే కే రాజు, చొక్కాకుల వెంకటరావు, బొకం శ్రీనివాస్, తదితరులు



బంద్‌లో పాల్గొని ప్రత్యేక హోదా కోరుతూ నినాదాలు చేస్తున్న రాష్ట్ర సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి వేంకటేశ్వరులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి, విశాఖ పార్లమెంటరీ ఇన్‌ఛార్జి ఎంవివి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి తదితరులు

- ప్రభుత్వ తీరు అమానుషం
- పోలీసులు చిత్ర హింసలకు గురి చేస్తున్నారు
- మేమేమైనా టెర్రరిస్టులమా?
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే మా ఉద్యమాలు
- ప్రత్యేక హోదాకు చంద్రబాబు వ్యతిరేకం
- బంద్‌లో పాల్గొన్న బొత్స, ఉమ్మారెడ్డిల అరెస్టు

విశాఖపట్నం : రాష్ట్ర విభజనలో తీరని అన్యాయం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటిస్తామని విభజన హామీలో ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనైతిక తీరు వల్ల హోదానివ్వకుండా రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు నినాదంతో వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర బంద్‌లో పాల్గొన్న వైకాపా నేతలకు అధికార పార్టీ నేతల ఆదేశాలతో పోలీసులు చేస్తున్న తీరును వైకాపా వాదులు దుయ్యబట్టారు. శాంతియుతంగా ధర్నాలో పాల్గొంటే పోలీసులు అరెస్టు పేరుతో చిత్రహింసలకు గురి చేస్తున్నారని విశాఖ బంద్‌లో పాల్గొన్న సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బంద్‌లో పాల్గొన్నామేతప్ప స్వార్థ ప్రయోజనాల కోసం కాదని, మేమేమైనా (వైకాపా నాయకులు) టెర్రరిస్టులమా అని ఆయన ప్రశ్నించారు. పోలీసు స్టేషన్లకు ఈడ్చుకుంటూ తీసుకువెళ్లి కనీసం మంచినీరు కూడా తాగేందుకు అనుమతించని పోలీసుల తీరు హేయనీయమని బొత్స అన్నారు. ప్రత్యేక హోదాకు బాబు పూర్తి వ్యతిరేకి అని, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారన్నారు.

### పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంద్‌పై టీడీపీ ప్రభుత్వం వ్యవహరించిన వైఖరిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత బొత్స సత్య నారాయణ మండిపడ్డారు. విశాఖ పట్నంలో ఆయన తరువాయి 7లో..

## రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కని రవాణా వాహనాలు..

## మూతపడిన విద్యా, వ్యాపార సముదాయాలు..

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన మోసం.. కేంద్రంలోని ఎన్డీయే సర్కారు తీరుకు నిరసనగా రాష్ట్ర బంద్‌ను పాటించామని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు స్పందించిన పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంద్‌లో పాల్గొన్నాయి. వాహనాలు రోడ్డెక్కలేదు. దుకాణాలు తెరుచుకోలేదు.

విద్యా సంస్థలు, పెట్రోల్ బంకులు మూత పడ్డాయి. ప్రత్యేక హోదా కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా తరువాయి 7లో..

## బంద్ పాటిస్తుంటే అరెస్టులు చేయటం సిగ్గుచేటు



చిత్తూరు రూరల్: నగరి నియోజకవర్గం పుత్తూరులో బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు రోజా, నారాయణ స్వామిలను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రత్యేక హోదా కోసం బంద్ పాటిస్తుంటే అరెస్టులు చేయటం తరువాయి 7లో..

## 'హోదా' పోరాటం ఇంతటితో ఆగిపోదు..

- బంద్ నిర్వీర్యం చేయటానికి బాబు చేయని కుట్రలు లేవు
- పోలీసులతో బంద్‌పై ఉక్కుపాదం మోపారు
- కాకి దుర్గారావు మృతికి బాబే కారకుడు
- రాజకీయ స్వార్థాలతో బంద్‌లో కొన్ని పార్టీలు పాల్గొనలేదు
- సీనియర్ నేతలు, సామాన్యులతో పోలీసులు ఇలాగే ప్రవర్తిస్తారా?
- హోదా ఏపీకి జీవన్మరణ సమస్య: వైయస్ జగన్



తూర్పు గోదావరి: ప్రత్యేక హోదా కావాలని రాష్ట్ర ప్రజలంతా ఆకాంక్షిస్తూ.. స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనే కార్యక్రమం చేస్తే దగ్గరుండి అతి కిరాతకంగా, అతి దారుణంగా ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా బంద్ విఫలం చేయటానికి చంద్రబాబు చేయని కుట్రలు లేవు.

మంగళవారం చేపట్టిన రాష్ట్ర బంద్‌ను చూస్తే మొట్టమొదటిగా ఇన్ని కుట్రల మధ్య, దారుణమైన అణచివేత మధ్య బంద్ విజయ తరువాయి 2లో..

## జగన్‌కు రాజకీయ పరిపక్వత లేదు

### జగన్‌పై మండిపడిన మంత్రి కళా వెంకట్రావు



అమరావతి: ప్రతిపక్ష నేత జగన్‌కు రాజకీయ పరిపక్వత లేదని, అందుకే బంద్‌కు పిలుపునిచ్చారని మంత్రి కళా వెంకట్రావు ధ్వజమెత్తారు. గతంలో వైసీపీ ఇచ్చిన అవిశ్వాసం నోటీసుకు లోక్‌సభలో స్పందన లేదన్నారు. కానీ టీడీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసుతో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం దేశమంతటికి తెలిసిందని చెప్పారు. స్వలాభం కోసం పార్టీ నడిపితే ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. కేసుల నుంచి బయటపడేందుకు జగన్ బంద్‌కు పిలుపునిచ్చారో... లేదా ప్రభుత్వానికి నష్టం చేకూర్చేందుకో తెలియదన్నారు. బంద్ వల్ల ఆర్థికంగా, అభివృద్ధి పరంగా నష్టపోతున్నామన్నారు. ఇలాంటి బంద్‌లపై ప్రజలు తిరగబడతారని మంత్రి తెలిపారు.

## 90 శాతం హామీలు అమలు చేశాం

### రైల్వేజోన్ ఏర్పాటు చేసి తీరుతాం

### హామీల అమలులో వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటానని హామీ



దిల్లీ: విభజన చట్టంలోని 90 శాతం హామీలు అమలు చేశామని, మిగిలిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖ రైల్వేజోన్ విషయంలో ఏర్పాటైన కమిటీ జోన్ ఏర్పాటుకు సానుకూలత వ్యక్తంచేయనప్పటికీ.. తాము జోన్‌ను ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలుపై రాజ్యసభలో సుమారు నాలుగు గంటల పాటు వాడీవేడిగా చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలుచేకపోవడంవల్ల నాలుగేళ్లలో రాష్ట్రం తీవ్ర అన్యాయానికి గురైందని సుజనా చౌదరి ఆవేదన వ్యక్తంచేయగా.. పసిపాప లాంటి ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని విపక్షాలు రాజ్యసభ వేదికగా తరువాయి 2లో..






### మూకుమ్మడి దాడుల తరహాలోనే

## ఏపీపై కేంద్రం వైఖరి

**- విభజన హామీలు అమలుకు నోచుకోలేదు - తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత సుజనాచౌదరి**



దిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం అమలు, ప్రత్యేక హోదా అంశంపై రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ ప్రారంభమైంది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభం కాగానే ఛైర్మన్ వెంకయ్యనాయుడు ఈ అంశంపై చర్చకు అనుమతించారు. చర్చకు మొత్తం 2.30 గంటల సమయాన్ని కేటాయించినట్లు చెప్పారు. చర్చను తరువాయి 2లో..

## ప్రత్యేక హోదాయే ఏపీకి సంజీవిని

### వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి



దిల్లీ: ప్రత్యేక హోదాయే ఏపీకి సంజీవిని అని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపై రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగేళ్లుగా వైకాపా ప్రత్యేక హోదా కోసం పోరాడుతోందన్నారు. ప్రత్యేక హోదా ఏపీకి సంజీవిని అని తమ పార్టీ నమ్ముతోందన్నారు. మరోవైపు, ప్రత్యేక హోదా సంజీవిని తరువాయి 2లో..




# వైసీపీ నాయకులు కోలగట్ల, చిన్నశ్రీను అరెస్టు

## పార్వతీపురంలో టైరుకు నిప్పు.. కొద్దిపాటి ఉద్రిక్తత





విజయనగరం: ప్రత్యేకహోదా సాధనకు వైసీపి ఇచ్చిన బంద్ పిలుపు జిల్లాలో మంగళవారం ప్రశాంతంగా సాగింది. బంద్‌కు ఇతర విపక్షాలు ఏపీ సహకరించకపోవడంతో మిశ్రమస్పందన లభించింది. జిల్లాలో చెదురుమదురు ఘటనలు తప్ప అన్నిచోట్లా బంద్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రమైన విజయనగరంలో పాఠశాలల, కళాశాలల, సినిమాహాళ్ల యాజమాన్యాలు ముందస్తుగా సెలవు ప్రకటించడం, మంగళవారం కావడంతో వాణిజ్య, వ్యాపార సంస్థలు మూసివేయడంతో బంద్ విజయవంతమైంది. వేకువజామున 4.30గంటలకే వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్టీసి బస్సుల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు రంగప్రవేశం చేసి నాయకులను అరెస్టు చేయడంతో ఆందోళన సద్దుమణిగింది. అక్కడ నుండి బస్సుల రాకపోకలు యథాతథంగా సాగాయి. ఉదయం 11గంటల సమయంలో వైసీపీ నాయకులు అవనాపు విజయ్, విక్రమ్ నేతృత్వంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'ప్రత్యేకహోదా .. ఆంధ్రుల హక్కు' అంటూ నినదించారు. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేసి ఉద్యమాన్ని అణగదొక్కాలని చూడటం సరైంది కాదని జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కేదారశెట్టి సీతారామూమర్తి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు నెలపర్తి రాజ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు నవిపేన శ్రీనివాసరావు, పార్టీనాయకులు గుజ్జల నారాయణరావు, కడియాల రామకృష్ణ.జి.సూరపరాజు, కనకల ప్రసాద్, గంగ, కాళ్ళ సూరిబాబు, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, చిన్నబాబు,నాయనిమహేష్, ఆడారినగేష్, చలుమూరి ఫణి, కుసుమ నాగరాజు, లెంక జగ్గునాయుడు కిలారి రాంబాబు, జి.పైడితల్లి, తుమ్మగంటి సురేష్, బోడసింగ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. డివిజనల్ కేంద్రమైన పార్వతీపురంలో బంద్ కొద్దిపాటి ఉద్రిక్తతల మధ్య విజయవంతమైంది.

వైసీపీ నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు నేతృత్వంలో బంద్ నిర్వహించారు. వైసీపీ నాయకుల ముందస్తు అరెస్టుకు నిరసనగా టైరుకు నిప్పు అంటించి నాలుగురోడ్ల కూడలిలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం, బొబ్బిలి, సాలూరు, గజపతినగరం, ఎస్‌కోట, నెల్లిమర్ల, చీపురుపల్లి, భోగాపురం తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ బంద్ ఫ్లాప్



విజయనగరం : ప్రత్యేక హెూదా విషయంలో మాటతప్పిన కేంద్రంతో పాటు, నిర్లక్ష్యం వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం ప్రధాన ప్రతిపక్షం పిలుపునిచ్చిన బంద్ ఫ్లాప్ అయ్యింది. ప్రజానీకం నుండి కనీస స్పందన కరువయ్యింది. తెల్లారుతూనే ఆర్టీసీ బస్సులను అడ్డుకునేందుకు వచ్చిన వైసిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పార్టీ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, నియోజక వర్గ సమన్వయకర్త కోలగట్ల వీరభద్రస్వామిలను విజయనగరం జిల్లా కేంద్రంలో అరెస్టు చేశారు. దీంతో తొలి గంటలోనే బంద్ ముగిసిపోయినట్లయ్యింది. జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంలు బంద్‌కు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించాయి. ఇక బంద్‌ను అడ్డుకొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పెద్దఎత్తున పోలీసులను రంగంలోకి దించడంతో బంద్ అనే మాటే వినిపించకుండా పోయింది. ఆర్టీసీ బస్సులన్నీ తాపీగా రోడ్లపైకి వచ్చేశాయి. మంగళవారం కావడంతో జిల్లా కేంద్రంలో షాపులు యధావిధిగా సెలవు కావ డంతో మూసివుంచారు. ముం దుగా సినిమా థియేటర్ల యాజమాన్యం ఉదయం ఆటను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని పాఠ శాలలు ముందు జాగ్రత్త చర్యగా ముందురోజే సెల వును ప్రకటించాయి. జిల్లా కేంద్రం మినహాయించి మిగిలిన మండ లాల్లో షాపులు తెరుచుకునే ఉన్నాయి. విజయనగరం జిల్లా కేంద్రంలో వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించి తెరచి ఉన్న కొన్ని షాపులను మూయించినా, ర్యాలీవెళ్లిన వెంటనే మళ్లీ షాపులను యధావిధిగా తెరిచేశారు. మొత్తంమీద చూస్తే జిల్లా వ్యాప్తంగా బంద్ పాక్షికంగా సాగిందని చెప్పాలి. ఇదిలా వుండగా హెూదాకు అనుకూల మన్న టిడిపి బంద్‌కు మద్దతు ఇవ్వకపోగా, పోలీసులను పెట్టించి అరెస్టులు చేయించడం దారుణమని వైసీపీ నాయకులు విమర్శించారు. చంద్రబాబు హెూదాకు వ్యతిరేకి అన్నది మరోమారు తేలిందన్నారు.

# వైసీపీ బంద్‌కు నో రెస్పాన్స్

## - మంత్రి సుజయ్



విజయనగరం : వైసీపీ బంద్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగించడం తప్ప రాష్ట్రానికి ప్రయో జనం శూన్యమని రాష్ట్ర భూగర్భ, గనుల శాఖామంత్రి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. మంగళవారం బొబ్బిలిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ చేపట్టిన బంద్‌కు ప్రజా మద్దతు కరువయ్యిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా బంద్ ప్రభావం కనిపించడం లేదన్నారు. ఎవరి మద్దతూ లేని బంద్‌ను వైసీపీ ఎందుకు చేపట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ బంద్ రాష్ట్రప్రజలకు, రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూర్చేందుకు తలపెట్టిందన్నారు. బంద్ పేరిట మభ్యపెట్టిన వారి ఆటలు సాగలేదన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో దోస్తీ కట్టిన వైసీపీకి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. అవిశ్వాస తీర్మాణం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మోడీ వైఖరిని దుయ్యబట్టిన టిడిపి ఎంపీలకు రాష్ట్రప్రజలందరూ అభినందనలు తెలియజేస్తున్నారన్నారు. వైసీపీ ఉత్తుత్తి పోరాటాలు మోసపూరితమైనవని రాష్ట్రప్రజలు గుర్తించారన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలు మద్దతిస్తూ ఆశీర్వదిస్తున్నారన్నారు. రాష్ట్రానికి చేయాల్సిన నష్టమంతా వైసీపీయే చేసిందన్నారు. ఇప్పుడు బంద్ ద్వారా మరింత నష్టం చేయడానికి ప్రయత్నం చేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ పదేపదే బంద్‌లకు పిలుపునిస్తోందని ఆరోపించారు. బిజెపితో తమ లాలూచీ రాజకీయం బట్టబయలైందన్న ఉక్రోషంతోనే బంద్‌కు జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారన్నారు. తన కేసుల నుండి ఏవిధంగా బయటపడాలన్న ఆలోచనే తప్ప అతనికి రాష్ట్రం పట్లగానీ, ప్రజల పట్ల గానీ ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసీపీకి రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి ఏమాత్రం అవసరం లేదన్నారు. కేవలం రాజీరాజకీయాలు, మోసపూరిత కుమ్మక్కురాజకీయాలు వైసీపీ అజెండా అన్నారు.

## బంద్ రోజు అదరణ ఇంటర్వ్యూలు తగదు

నాతవరం : ఆదరణ పథకం పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకున్న చేతివృత్తి పనివారికి బంద్ రోజు ఇంటర్వ్యూలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని చమ్మచింత వైసిపి బూత్ కన్వీనర్ వై.అమ్మన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కనీసం రెండు రోజుల ముందు దరఖాస్తు దారులకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇది కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు లాభం చేకూర్చడానికి నిదర్శమన్నారు. ఇప్పటికే జన్మభూమి కమిటిల వల్ల అర్హత కలిగిన వివిధ వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. కావున మంగళవారం జరిగిన ఇంటర్వ్యూలను రద్దు చేసి మరలా నిర్వహించాలని కోరారు.

# గిరిజన యూనివర్శిటీ ప్రకటించాలి



కొయ్యూరు : ఏజెన్సీలో గిరిజన విశ్వ విద్యాలయాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారం భిం చాలంటూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కాకరపాడు జంక్షన్‌లో గిరిజన సంఘం నేత ఎస్.సూరిబాబు, సిపిఎం నేత వై.అప్పల నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు అల్లూరి విగ్రహం వద్ద కొంత సేపు ఆందోళన చేపట్టారు. ఈ సంద ర్భంగా నేతలు మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలపై ఈ నెల 25న చేపట్టబోయే మన్యం బంద్‌ను జయప్రదం చేయాలన్నారు.

# నవోదయ ఆభివృద్ధికి కలెక్టర్ ఆమోదం



విజయనగరం : నవోదయ పాఠశాలలో అమలు చేస్తున్న మంచి విధానాలను జిల్లాలో పాఠశాలల్లో అమలుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం. హరిజవహర్‌లాల్ స్పష్టం చేశారు. మంగళవారం ఎస్.కోట మండలం కిల్తంపాలెంలోని నవోదయ పాఠశాలను సందర్శించారు. నవోదయలో అమలు అవుతున్న క్రాస్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో ఒక ఏడాదిచదవటం ద్వారా జ్ఞానాన్ని, అలవాట్లును, సంప్రదాయాలను షేర్ చేసుకోవడం బాగుందన్నారు. అదే విధానాన్నిజిల్లాలోని పాఠశాలలకు అమలుకు గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాన్నారు. పాఠశాలలోని గ్రంధాలయంలో ఆంగ్లదిన పత్రికలు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులచే ఎడిటోరియల్స్ చదివాంచాలని తద్వారా ఆంగ్లంపై పట్టు, విజ్ఞాన సముపార్జన గావించాలన్నారు. కార్పొరేటటు, ప్రయివేటు పాఠశాలల్లో మార్కుల ఆధారిత బోధన ఉంటుందని నవోదయలో మంచి విధానాలు, విజ్ఞాన బోధన జరగడం అభినందనీయమన్నారు. కొంతమంది పిల్లల జ్ఞానాన్ని పరీక్షించానని వారు అద్భుతంగా రాణిస్తున్నారని కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థినులను పక్కన కూర్చొబెట్టుకుని వారికి పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ పర్యటనలో పాఠశాల ప్రిన్సిపాల్ డి, అంజయ్య , వైస్-ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి, పాఠశాల పనితీరు, ప్రగతి, ఫలితాలు, పొందిన మార్కులు, రికార్డులు పవర్ పాయింట్ ద్వారా వివరించారు. తదుపరి జరిగిన కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ పలు తీర్మానాలను ఆమెదించారు. అజండాలోని ప్రస్తుతమున్న మెస్‌స్టోర్ రూమ్ సరిపోనందున స్టోర్‌రూమ్ నిర్మాణానికి సర్వ శిక్ష అభియాన్ ప్రతిపాదించిన అంచనాలను కమిటీ ఆమెదించింది. ఆడిటోరియం 30 లక్షల అంచనాలతో ప్రవేశపెట్టగా ఆధునిక సాంకేతికంగా ఆడిటోరియంను తక్కువ ఖర్చుతో నిర్మించాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఆర్.ఇ.జి.ఎస్.క్రింద 5 మీటర్ల వెడల్పుతో 400 మీటర్ల ట్రాక్ నిర్మాణానికి ఆమోదం లభించింది. ఎం.పి. నిధుల నుండి పాఠశాల లోపల చీకటిని తొలగించేందుకు సోలార్ దీపాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. కరపత్రాల ముద్రణ ద్వారా ప్రచారం కల్పించేందుకు అంగీకారం లభించింది. 30 ఎకరాల స్థల కేటాయింపులో భూ బదలాయింపునకు నివేదిక ఇవ్వాలని తహసిల్దారుకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ జి.నాగమణి, ఎ.పి.ఆర్.జె.సి. ప్రిన్సిపాల్ పుల్లయ్య తహసిల్దార్ అరుణకుమారి, ఎం.పి.డిఓమన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# 90 శాతం హామీలు అమలు చేశాం

గళమెత్తాయి. ఈ సందర్భంగా సభ్యుల ప్రశ్నలకు కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇచ్చారు.

మా ప్రధాని, నాటి ప్రధాని ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. విభజన చట్టంలోని 90 శాతం హామీలు అమలు చేశాం. మిగిలిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కడప స్టీల్‌ప్లాంట్, దుగరాజపట్నం పోర్టు, రైల్వేజోన్, ఇతర అంశాలపై కమిటీ ఏర్పాటు చేస్తాం. రెండు తెలుగు రాష్ట్రాల్లో స్టీల్‌ప్లాంట్ల ఏర్పాటుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశాం. రైల్వేజోన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ సానుకూలత చూపలేదు. అయినా పరిశీలిస్తాం. రైల్వేజోన్‌ను ఏర్పాటు చేసి తీరుతాం. ప్రత్యేక హోదా, ప్రత్యేక కేటగిరీ మధ్య నిధులు కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసమూ లేదు.

పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి, తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో కలిపాం. పోలవరం ప్రాజెక్టును రికార్డు సమయంలో పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాం.

### ప్యాకేజీకి అంగీకరిస్తేనే తుదిరూపు ఇచ్చాం..

ముఖ్యమంత్రి ఆమోదం తీసుకున్న తర్వాతే ప్రత్యేక ప్యాకేజీకి తుదిరూపు ఇచ్చాం. ఏపీకి ప్రత్యేకంగా నిధులు సమకూర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ లోటు భర్తీ చేస్తామని చెప్పాం. రెవెన్యూ లోటు కింద ఐదేళ్లలో రూ.22,123 కోట్లు ఇస్తాం. ఈఏపీలకు సంబంధించిన రుణాలను కేంద్రమే చెల్లిస్తుంది. ప్రత్యేక హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ ద్వారానే ఎక్కువ లాభం చేకూరుతుందని సీఎం సభలో చెప్పారు.

వెనుకబడిన జిల్లాలకు రూ.1,050 కోట్లు ఇచ్చాం. రాజధానిని రైల్వే, రోడ్డు మార్గాల ద్వారా అనుసంధానం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం.

# మూకుమ్మడి దాడుల తరహాలోనే ఏపీపై కేంద్రం వైఖరి

మొదటగా తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత సుజనా చౌదరి ప్రారంభించారు.

విభజన హామీలను కేంద్రం విస్మరించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ అంధకారంలో పడిందని సుజనా చౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. రాజ్యసభలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలు కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సహకార స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో జరుగుతున్న మూక దాడుల తరహాలోనే ఏపీపై కేంద్రం వ్యవహరిస్తోందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కేంద్రం తన అధికారాలతో రాష్ట్రానికి అన్ని వనరులను కట్టడి చేస్తోందని ఆరోపించారు. మంత్రివర్గ నిర్ణయాలు రాజ్యాంగబద్ధమైనవని.. అయితే ఈ సర్కారు వాటినే తుంగలో తొక్కిందని విమర్శించారు.

ఈ చర్చలో తెదేపా తరపున గరికపాటి మోహన్‌రావు, సీఎం రమేశ్, రవీంద్రకుమార్, టీజీ వెంకటేశ్, తోట సీతారామలక్ష్మి, కాంగ్రెస్ తరఫున కేవీపీ రామచందర్‌రావు, భాజపా తరఫున జీవీఎల్ నరసింహారావు, వైకాపా తరఫున విజయసాయిరెడ్డి చర్చలో పాల్గొననున్నారు. చర్చ సందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని వివిధ పార్టీల నేతలను తెదేపా ఎంపీలు కోరారు.

# ప్రత్యేక హోదాయే ఏపీకి సంజీవిని

కాదని తెదేపా గతంలో బహిరంగంగానే ప్రకటించిందని ఆయన సభలో ప్రస్తావించగా.. తెదేపా ఎంపీ సీఎం రమేశ్ అడ్డుతగిలారు. సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నప్పుడు వైకాపా, జనసేన, వామపక్షాలు వ్యతిరేకించాయని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు.

# 'హోదా' పోరాటం ఇంతటితో ఆగిపోదు..

వంతం అయింది. బంద్‌లో పాల్గొని ప్రత్యేక హెూదా మా హక్కు అని చాటినందుకు అన్ని సంఘాలకు, మేథావులకు, దుకాణాల యజమానులకు, స్కూల్స్ యాజమాన్యాలకు, విద్యార్థులకు అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు.

బంద్ విషయానికి వస్తే.. శ్రీకాకుళం జిల్లా 300 మందికి పైగా అరెస్ట్. జిల్లాలో తమ్మినేని సీతారాం నుంచి ప్రతీ ఒక్క ముఖ్యమైన నాయకులు అందరినీ అరెస్ట్ చేశారు.

విజయనగరంలో 300 మందికి పైగా అరెస్ట్ చేశారు. స్వచ్ఛందంగా దుకాణాలు మూసేశారు.

విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణతో సహా పార్టీ ముఖ్య నేతలను అరెస్ట్ చేశారు. స్వచ్ఛందంగా సంస్థలు మూసివేశారు.

తూర్పు గోదావరి జిల్లాలో వాణిజ్య, విద్యాసంస్థలు మూతపడ్డాయి. ధర్నాలు, రాస్తారోకోలు జరిగాయి. పోలీసులతో నేతలను అరెస్ట్ చేయించారు. నేతల్ని అదుపులోకి తీసుకొని బస్సుల్ని నడిపించేందుకు ప్రయత్నించారు.

పశ్చిమ గోదావరి జిల్లా: వైవీ సుబ్బారెడ్డి, ఆళ్ల నానిని ఏలూరులో అరెస్ట్ చేశారు. సీనియర్ నేతలను అరెస్ట్ చేశారు. బుట్టాయగూడెంతో కాకి దుర్గారావు అనే సోదరుడు గుండెపోటుతో మరణించారు. జిల్లాలో 300 పైగా అరెస్ట్‌లు.

ప్రకాశం జిల్లాలో 144 సెక్షన్‌తో పోలీస్ యాక్ట్ పెట్టి మరీ పార్టీ నేతలను అరెస్ట్ చేశారు. బాలినేని వాసు, మహీధర్ రెడ్డి వరకు అరెస్ట్. జిల్లా వ్యాప్తంగా 600 మంది అరెస్ట్‌లు. అయినా దుకాణాలు స్వచ్ఛందంగా మూసేసి బంద్ విజయవంతం చేశారు.

నెల్లూరులో .. కాకాణి, అనిల్.. ఇలా పార్టీ నేతల్ని అందర్నీ అరెస్ట్ చేశారు.

కర్నూలు జిల్లాలోని నంద్యాలలో డీఎస్పీ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించారు. మహిళా పోలీసులు లేకుండా ఎత్తేయటంతో వారికి గాయాలు అయ్యాయి.

వైయస్సార్ జిల్లాలో ఎక్కబడితే అక్కడ అరెస్ట్ చేశారు. ఆకే అమర్నాథ్ దగ్గర నుంచి నేతలు అందర్నీ అరెస్ట్ చేశారు.

అనంతపురం జిల్లాలో వెంకట్రామరెడ్డిని అరెస్ట్ చేశారు. తోపులోట వెయ్యిమందికి పైగా అరెస్ట్. విద్యాసంస్థలు బంద్ పాటించాయి.

చిత్తూరులో - సీనియర్ నాయకులు అందర్నీ పోలీసులు అరెస్ట్ చేశారు. 1200 మంది అరెస్ట్. కుప్పంలోనూ వాణిజ్య సంస్థలు మూతపడ్డాయ్.

కృష్ణాలో పార్థసారధి, మల్లాది విష్ణు, రాధాతో పాటు 600 పైగా అరెస్ట్.

గుంటూరులో సీనియర్ నాయకులు అందరూ అరెస్ట్. 1100 మంది అరెస్ట్.

చంద్రబాబే ముందుకు వచ్చి మీ ఎంపీల చేత రాజీనామాలు చేయించి దేశమంతా మనవైపు చూసేట్టు చేయాలి. బాబే బంద్‌లో పాల్గొనాల్సి సందర్భంలో నిర్వీర్యం చేయటానికి ప్రయత్నించారు. అవిశ్వాస తీర్మానంలో ప్రత్యేక హెూదా ఇవ్వండని డిమాండ్ చేస్తే.. మీ వల్లే (బాబు) ఇవ్వకుండా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. చంద్రబాబు అడగటం వల్లే హెూదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నామని చెబితే నిరసన తెలపాల్సిపోయి.. ప్రత్యేక హెూదాకు అడ్డుతగిలిన బీజేపీకి, హెూదాకు అడ్డుతగిలిన మీ మీద బంద్ కాల్‌కు పిలుపు ఇస్తే.. చంద్రబాబు చేసిన నిర్వాకం ఇదని శ్రీ వైయస్ జగన్ అన్నారు.

వెస్ట్ గోదావరిలో దుర్గారావు గుండె పోటుతో చనిపోయారు. కారణం చంద్రబాబు కాదా? హెూదా కావాలని ఓ స్వరం గట్టిగా అడిగితే.. అతనికి గుండెపోటు వచ్చేట్లు చేసింది చంద్రబాబు కాదా? మహిళలను చూడలేదు. కాలర్ పట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్లారు. పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. మహిళలను అని చూడకుండా మగ పోలీసులతో నిర్భందం. విద్యార్థులను ఈడ్చుకుంటూ పోతున్నారు.

### సీనియర్ నేతలతో ప్రవర్తించే ఇదా?

అనంత వెంకట్రామరెడ్డిని సీనియర్ నేత. 5,6 సార్లు ఎంపీగా చేశారు. ఆయనతో ప్రవర్తించిన తీరును శ్రీ జగన్ ఫొటోను చూపించారు. ఒంగోలులో బాలినేని వాసు మాజీ మంత్రితో ప్రవర్తించిన తీరు. తమ్మినేని సీతారాం, మాజీ మంత్రితో ఆయనతో పోలీసులు ప్రవర్తించిన తీరును ఫొటోలు చూపించారు.

చంద్రబాబుకు బుద్ది వచ్చేలా ప్రజలు చేస్తారు. ఆయన చేస్తున్న అబద్ధాలు, మోసాలు తారాస్థాయికి చేరే పరిస్థితి. శిశుపాలుడుకు కూడా తప్పు చేస్తే శిక్ష పడ్డట్లు.. బాబు కూడా 100 తప్పులకు దగ్గరకు వచ్చేశాడు. దేవుడు మొట్టికాయలు వేస్తాడు. ప్రజలు శిక్ష వేస్తారు.

ప్రత్యేక హెూదా రాకపోవటానికి చంద్రబాబు చేయాల్సిన పనులు చేయాల్సిన సమయంలో చేయకపోవటం వల్ల రాలేదు. ఇది వాస్తవం. హెూదా పోరాటం ఇంతటితో ఆగిపోదు. హెూదా వచ్చే వరకు ఒత్తిడి కొనసాగిస్తాం. బాబుకు సిగ్గు, శరం ఉన్నా హెూదా కోసం చిత్తశుద్ధితో ముందుకు రావాలి. భావితరాలు చంద్రబాబును చరిత్ర హీనుడుగా చూస్తాడన్న విషయం మర్చిపోవద్దని జగన్ అన్నారు.

# రెల్లి వీధి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే వెలగపూడి హామీ



విశాఖపట్నం: రాజకీయాల కతీతంగా రెల్లివీధి గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు హామీ ఇచ్చారు. చినవాల్తేరు రెల్లివీధి గ్రామానికి చెందిన హరిహరబాల రెల్లి యువజన సంఘం ప్రతినిధులు మంగళవారం ఉదయం ఎం.వి.పి.కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి రెల్లివీధి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న రెల్లివీధిలో సిసి రోడ్లు, బాల్వడీ భవనం, రెల్లి సామాజిక భవన నిర్మాణాలు చేపట్టడం జరిగాయని, త్వరలో మినీ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. చంద్రన్న బీమా, ఎన్టిఆర్ వైద్యసేవ తదితర ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

గ్రామంలో ఇటువంటి సమస్యలు ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధి కారుల దృష్టికి తీసుకు వెళితేనే పరిష్కార మవుతాయని అన్నారు. హరిహరబాల రెల్లి యువజన సంఘం పాలకవర్గం పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు.

ఎమ్మెల్యేను కలిసినవారిలో సంఘం అధ్యక్షులు నీలాపు ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, గ్రామ కులపెద్ద నీలాపు వెంకట్రావు, ఉపాధ్యక్షులు చెన్నా అశోక్ కుమార్, కార్యదర్శి సిహెచ్.చంద్రారావు, కోశాధికారి ఎన్.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి ఎన్.ప్రతాప్, సంఘం ప్రతినిధులు బాక్సర్ అప్పలరాజు, ఇ.శ్రీధర్, విఘ్నేష్, కుప్పిలి రామారావు, ఎన్.చిన్నా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించండి

చెత్తను వెంట వెంటనే తొలగించండి

మెయిన్ రోడ్‌ను మరింత పరిశుభ్రంగా నిర్వహించండి

ఓపెన్ పోగులు లేకుండా చూడండి

మూడు రోజుల్లో 80 డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయండి

ప్రజా మరుగుదొడ్లను ఉపయోగకరంగా తీర్చిదిద్దండి

జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్



విశాఖపట్నం / భీమిలి: భీమిలి పారిశుధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా భీమిలిలో మంగళవారం ఆయన పర్యటించారు. భీమిలి బీచ్ రోడ్‌లోని లైట్ హౌస్ నుండి మెయిన్ రోడ్, గొల్లవీధి, పెద్ద బజార్ నెహ్రూ వీధి, గంటస్తంభం, ఎల్.బి.యస్ మార్కెట్, సెయింట్ ఏన్స్ హైస్కూల్ రోడ్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు. మెయిన్ రోడ్‌లో పారిశుధ్యం ఏడున్నర వరకు ప్రారంభించకుండా, పక్క వీధులలో నిర్వహిస్తుండడం పట్ల శానిటరీ మేస్త్రి పోలారావును ప్రశ్నించారు. అదేవిదంగా గొల్లవీధి కూడలిలో చెత్త పోగులు ఉండడాన్ని గమనించి డస్ట్‌బిన్స్ లేవా అని ప్రశ్నించగా ఇంకా సరఫరా కావలసి ఉందని తెలిపారు. సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ తో ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ ఫోన్‌లో మాట్లాడి డస్ట్‌బిన్ల పరిస్థితిని కనుగొన్నారు. మూడు రోజుల్లో 80 డస్ట్‌బిన్లను భీమిలి జోన్‌కు అందజేయనున్నట్లు సి.యం.ఓ.హెచ్ తెలుపగా, ఒకసారి భీమిలిని సందర్శించి పారిశుధ్యం మెరుగుపడేలా చూడాలని ఆదేశించారు.

ప్రజా మరుగుదొడ్లు సక్రమంగా లేవని, డ్రెయిన్లు, రహదారులు పరిశుభ్రత పాటించడం లేదని స్థానికులు తెలుపగా మొత్తం 26 మరుగుదొడ్లకు నీటిసరఫరటటా, లైటింగ్ తదితరాలను మెరుగుపరచి ప్రజలకు వినియోగపడేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. 48 గంటల్లో మరమ్మత్తులు నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. డ్రెయిన్లలో పూడిక తీయకపోవడం వలన మురుగునీరు ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని డ్రెయిన్‌కు మరమ్మత్తులు నిర్వహించాలని కోరారు.

***ప్రజలను డెంగు, మలేరియా పట్ల అవగాహన కల్గించండి :***

డెంగ్యూ, మలేరియా వ్యాధులపట్ల ప్రజలలో అవగాహన కల్గించాలని ఇన్‌ఛార్జి కమిషనర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత జివియంసి ప్రజారోగ్య విభాగానిదే కాదని, ప్రజలు ఇంటా బయటా పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. మురుగు కాల్వలలో చెత్తను తొలగించడం, వారానికి ఒక రోజు ఇంటి లోని నీటిని పారబోసి డ్రైడే పాటించడం వలన డెంగూ, మలేరియా నివారించవచ్చునని పేర్కొన్నారు. భీమిలి జోనల్ ప్రధాన కార్యాలయం ఉన్నందున పారిశుధ్యం పట్ల మరింత జాగరూకత అవసరమని అభిప్రాయపడ్డారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, శానిటరీ మేస్త్రీ పోలారావు తదితరులు పాల్గొన్నారు.

## సాగు భూములకు పట్టాలివ్వాలి

## రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- సీపీఎం నాయకుల డిమాండ్
- ర్యాలీ, సభలు, మెమోరాండం సమర్పణ



అనంతగిరి: మండల కేంద్రంలో నాన్ షెడ్యూల్ ఏరియాలో సాగులో ఉన్న బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని, కొత్త పేట రేగినివలస రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన సంఘం కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు గంగరాజు మొసియ మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఏరియా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త పేట రేగినివలస రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కొంత మంది రెవెన్యూ అధికారులు భూస్వాములకు కొముకాస్తున్నారని ఇలాగనే భీంపోలు పంచాయతీ సరియాపల్లిలో రైతులు క్రయానికి పొంది సాగు చేసుకుంటున్న భూములకు కూడా అల్లరి పెట్టారని భూములు ఒకరివి.. పట్టాలు వేరొకరిపేరు మీద వెబ్‌లో ఉండడంవలన అధికా భూస్వాములు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని రెవిన్యూ అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకట రమణ, కొండల రావు, సింహాద్రి, బుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం గిరి పరిక్రమలో అఖండ హరినామ సంకీర్తన

### హరే కృష్ణ మూవెమెంట్ ప్రచారం




విశాఖపట్నం: హరే కృష్ణ మూవెమెంట్ విశాఖపట్నం భక్తులు 26న సింహాచలం గిరిపరిక్రమలో భక్తుల కోరిక మేరకు అఖండ హరినామ సంకీర్తన నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది .

26న మధ్యాహ్నం 2 గంటలకు సింహాచల అప్పన్న స్వామి రథము వెంట హరే కృష్ణ మూవెమెంట్ వారి రథము అప్పన్న స్వామి వారి ఫోటో అలంకరణతో బయలు దేరును . గిరిపరిక్రమలో భక్తులు పడుచున్న అనేక కష్టములు తెలియకుండా అఖండ సంకీర్త నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత సమాజంలో కుల, మత, జాతి, ప్రాంత, లింగ బేదాలతో కలియుగంలో గొడవలు పెట్టుకుంటు ప్రశాంతత లేకుండ వుంటున్నారు. ఈ తరుణంలో హరే కృష్ణ జప యజ్ఞంతో సంకీర్తన నిర్వహించి ప్రశాంతత పొందగలుగుచున్నారు .ఈ హరినామ సంకీర్తన కారణంగా ప్రజలలో బేధాలు మరచి మనుషుల మధ్య ఐక్యమత్యం వచ్చి ప్రశాంతత పొందకలుగుతారు. ఈ కార్య క్రమము హరే కృష్ణ మూమెంట్ వారి అద్వర్యం లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరి పరిక్రమలో నిర్వహించు హరినామ సంకీర్తన కార్యక్రమును జయప్రదం చేయగలరని విశాఖ వాసులను హరే కృష్ణ మూవ్‌మెంట్ వారు విజ్ఞప్తి చేయుచున్నారు..

## ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగులకు వైద్యం

- అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వైద్యం
- ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం ద్వారా 800 మందికిపైగా లబ్ధి
- ఎంపీ డా. ఎంవివిఎస్ మూర్తి




కంచరపాలెం: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం 43వ వార్డులో కంచరపాలెంలోని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. కంచరపాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 230 మందికి కంటి వైద్య పరీక్షలు, 250 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 250 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ఎస్.రాజశేఖర్, కె.వెంకటరావు, పి.రామారావు, పి.ఈశ్వరావు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, లేళ్ళ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కొరకు సైకిల్ ర్యాలీ



ఆరిలోవ: నైపుణ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాటిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా, ఆరిలోవలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్స్టిట్యూట్ వారు బీచు రోడ్డులో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇంధన వనరుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని యుద్ధ విమానం వద్ద ఏర్పరచిన సమావేశంలో సంస్థ ప్రతినిధి నవాజ్ కోరారు. సైకిల్ వాడకం పర్యావరణానికే కాకుండా వ్యక్తిగత ఆరోగ్యానికి కూడా సహకరిస్తుందని అధ్యాపకురాలు ప్రియ అన్నారు. అందరిచేత ప్రతిజ్ఞ చేయించి, పరిసరాలను పరిశుభ్రపరిచారు. 50 మంది విద్యార్థులు, సమీప జనులు పాల్గొన్నారు.

## విశాఖ కలెక్టరేట్ వద్ద ప్రజా నిరసనలకు అనుమతివ్వాలి

### సీపీఎం డిమాండ్

విశాఖపట్నం: టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగేళ్ళ నుంచి విశాఖ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసనలు, ఆందోళనకు అనుమతులు పూర్తిగా నిరాకరించింది. జివిఎంసి గాంధీ విగ్రహం వద్దే అనుమతులిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పురీత్యా విశాఖ కలెక్టరేట్ వద్ద గతంలోలాగా ఆందోళన, నిరసనలకు అనుమతులివ్వాలని జిల్లా అధికారులను సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. బ్రిటీష్ కాలం నుంచి జరిగిన అనేక మహత్తర పోరాటాలకు విశాఖ కలెక్టరేట్ కార్యాలయం వద్ద కేంద్రంగా వుంది. విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎటువంటి సభలు జరగకుండా టిడిపి ప్రభుత్వం నిషేధించడం అన్యాయం.

భారత రాజ్యాంగం ప్రసాదించిన శాంతియుతంగా జీవించే హక్కు, నిరసన వ్యక్తం చేసే హక్కుల మధ్య సమతూల్యత పాటించవలసిన అవసరం వుందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి విశాఖ కలెక్టరేట్ వద్ద నిరవధికంగా విధించిన నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని విశాఖ కలెక్టరేట్ వద్ద నిరసనలకు, ఆందోళనలకు అనుమతివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి బి.గంగారావులు డిమాండ్ చేశారు.

## గ్రామ స్వరాజ్ అభియాన్‌కు నిర్ధేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వ పథకాలు నీతి అయోగ్ ద్వారా అమలు చేస్తున్న గ్రామ స్వరాజ్ అభియాన్‌కు నిర్ధేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాస్పిరేషన్ జిల్లాలలో భాగంగా విశాఖలో 618 గ్రామాలను ఎక్స్‌టెండ్ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకానికి ఎంపిక చేయడం జరిగిందని, పిఎం జన్‌ధన్ యోజన, సురక్షా భీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. బ్యాంకుల వారీగా వారికి నిర్ధేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

లీడ్ బ్యాంకు మేనేజర్ శేషుకుమార్ మాట్లాడుతూ ఇజిఎస్‌ఎలో భాగంగా పిఎంజెడివై పథకానికి సంబంధించి 86శాతం, పిఎంజేజేబివై కింద 42శాతం, పిఎంఎస్‌బివై కింద 59శాతం లక్ష్యాలను సాధించడం జరిగిందని కలెక్టర్‌కు తెలిపారు.

ఈ సందర్భంగా నాబార్డుకు సంబంధించి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎపిడి సత్యసాయి శ్రీనివాస్, జెఎల్‌ఎన్.మూర్తి, ఎస్.శ్రీనివాసరావు, బి.వి.రమణ, గీతాదేవి, వెంకటేశ్వరరావు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## బంద్ సందర్భంగా 39వవార్డులో బ్యాంకులు మూసివేత



విశాఖపట్నం : ప్రతేక హోదా నినాదాలు తో ఉత్తర నియోజకవర్గం 39 వార్డ్ లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి సనపల చంద్రమౌళి ఆద్వర్యంలో మురళినగర్ బీర్ల జంక్షన్ నుండి ఉడా కాలనీ రవాణా కార్యాలయము వరకు నినాదాలు చేస్తూ మురళినగర్ లో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా .ఐసిఐసి బ్యాంకు, యూనియన్ బ్యాంకు లు వద్ద నిరసనలు తెలపుతూ బ్యాంకులును మూసి వేయించారు, మాధవధార ఉడ కాలనీ లో రవాణా కార్యలయం వద్ద కూడా ప్రతేక హోదా నినాదాలు చేసారు .ఈ కార్యక్రములో39 వ వార్డ్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా అద్యక్షరాలు పి.సునీత ,మైనారిటీ మహిళా అద్యక్షరాలు శ్రీమతి కొండపల్లి .సోనీ , నగర కార్యదర్శి బుడుమురు తిరుమలరావు .నగర మహిళా కార్యదర్శి దమయంతి మరియు నగర కార్యదర్శి శ్రీనివాసరావు,పైడి ప్రతాప్.పైడి కృష్ణారావు .చిన్నంనాయుడు 39వవార్డ్ మైనారిటీ అద్యక్షులు టి.కనకరాజు పాల్గొన్నారు .

## కంచరపాలెంలో బంద్ పాక్షికం

### వైసీపీ వార్డు నాయకుల ముందస్తు అరెస్టులు

కంచరపాలెం : కంచరపాలెం , మర్రిపాలెం పరిథిలో వైసీపీ నాయకులు మంగళవారం ఉదయం చేపట్టిన బంద్ పాక్షికం గా సాగింది ఈమేరకు వైసీపీ 40 వ వార్డు అద్యక్షుడు అధ్వర్యంలో మర్రిపాలెం పరిసర ప్రాంతల్లో ఉన్న వ్యాపార సముదాయాలు బ్యాంకులు ముసి వేయించారు. అయితే బంద్ లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు లు ముందస్తు చర్యల్లో బాగంగా పలువురు వైసీపీ నాయకులను అరెస్ట్ చేసి సమీప స్టేషన్లకు తరిలించారు. బంద్ లో అరెస్టు అయిన వారిలో వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయ కర్త ఎం .వి.వి సత్యనారయణ , 40 వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి , చల్లా ఈశ్వరావు, మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి , మారే ఝాన్సీ తదితరులు వున్నారు.

### కొత్తకోట వైసిపి బంద్ పాక్షికం

రావికమతం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌లో భాగంగా కొత్తకోటలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి దుకాణాలు తెరుచుకోలేదు. వైసిపి నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీలు చేస్తూ తెరచి ఉన్న షాపులను దగ్గరుండి మూయించారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/17-18/324**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌వైఎస్ విభాగమునకై ఎఎమ్‌సి కొరకు 2 నెం.లు 23 టన్నుల వేసుకుని మరియు తీసుకువెళ్ళే ఎస్కార్ట్ మొబైల్ క్రేన్లు కల్పనకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 23,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **“ఎమ్‌వైపి”** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 11 ఆగస్టు 18 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0067/1819** — **ఎజిఎమ్ (ఆర్‌పి)**




# యలమంచిలిలో బంద్ ప్రశాంతం

యలమంచిలి: ప్రత్యేక హోదా సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి చేపట్టనున్న బంద్‌లో భాగంగా యలమంచిలి నియోజక వర్గంలో బంద్ విజయవంతమైంది. యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కన్నబాబు నేతృత్వంలో బంద్ జరిగింది. ఎటువంటి వర్తకవాణిజ్య సంస్థలు తెరుచుకోలేదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూతపడ్డాయి. ఆర్టీసి బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు తిరగలేదు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# పరవాడలో బంద్ విజయవంతం



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో రాష్టవైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మెహన్ రెడ్డిపిలుపుమేరకుపెందుర్తినియోజకవర్గ సమన్వయకర్త అదీప్ రాజ్ అదేశాలుతో మంగళవారము పరవాడలో బంద్ నిర్వహించామని మండల వైసిపి అద్యక్షులు సిరపురపుఅప్పలనాయుడు అన్నారు. కేంద్ర రాష్ట్రపభుత్వ వైఖరినిరసనగా ఈబంద్ లో పోల్గొనిబంద్ నువిజయవంతం చేసిన ప్రవేట్ ,ప్రభుత్వ విద్యాసంస్దలుకు,వాణిజ్యసంస్దలుకు, జూనియర్ కాలేజిలో విద్యర్ధిలుకుమరియు వైసిపినాయకులుకు అందరికి కృతజ్ఞతలు తెలియ పరిచారు.ఈకార్యక్రమంలోరాష్ట వైసిపిసిఇసి సభ్యులుపైలశ్రీనువాసురావు, పరవాడసర్పంచ్ చుక్క రాము నాయుడు, బొందిఅచ్చిబాబు, సుకుమార్ వర్మ, చల్లాకనకారావు, పైలహరేష్ ,వెన్నెలసన్యాశిరావు, బొద్దపుచిన్నారావు, అదిక సంఖ్యలో నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధ గాంధేయవాది పాతూరి

## - భీశెట్టి బాబ్జీ

విజయనగరం: పాతూరి నాగభూషణం పదహారణాల శుద్ధ గాంధేయవాది అని జిల్లా పౌరవేదిక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం మరియు జిల్లా పౌరవేదిక సంయుక్తంగా నిర్వహించిన పాతూరి వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడుతూ గాంధీజీ పిలుపుమేరకు ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడమే గాకుండా, పాతూరి దంపతులు ఇరువురూ ఖద్దరు బట్టలు ధరించేవారని అన్నారు.కేంద్రప్రభుత్వం పాతూరికి తామ్రపత్రాన్ని బహూకరించిందని, గ్రంథాలయ ఉద్యమంకు తన జీవితాన్ని అంకితమిచ్చిన మహనీయులని అన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి గ్రంథాలయ శాస్త్ర వాఙ్మయ పితామహునిగా గుర్తింపు పొందారని అన్నారు. కార్యక్రమంలో తొలుత పాతూరి చిత్రపటానికి గ్రంథాలయ సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలిసి భీశెట్టి బాబ్జీ పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పౌరవేదిక సభ్యులు నాగభూషణం, మొల్లేటి నాయుడు, నిమ్మ శ్రీను, కాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు మన వారసత్వ సంపద

విజయనగరం : వృద్ధులకు త్వరితగతిన సేవలు అందించాలని ఈ మేరకు వృద్ధమిత్ర ద్వారా సమన్వయ కర్తలు వారికి సేవలు అందేలా చూడాలని జిల్లా ఎస్పీ డి.పాలరాజు కోరారు. అన్ని కార్యాలయాల్లోను, బ్యాంకులలోనూ వారికి సేవలు త్వరితగతిన జరగాలని వారు మన వారసత్వ సంపదగా భావించి గౌరవించాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రుల్లో, ఫించన్ల పంపిణీలో, ఇతర వృద్ధులకు ప్రభుత్వ పరమైన సేవలల్లోనే కాకుండా వారికి చేతనైనంతమేరకు మన సేవలు అందించాలని కోరారు. ఈ మేరు డిఎస్పీ టి.త్రినాధ్‌కు ఆదేశాలు జారీచేశారు. వృద్ధులకు సేవలు అందించేందుకు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

# సోలార్‌లైట్లు పంపిణీ

కొయ్యూరు : స్థానిక వెలుగు కార్యాలయంలో బూదరాళ్ల, చిట్టింపాడు పంచాయతీ గిరిజనులకు ఎంపిపి జి. సత్యనారాయణ ఉచితంగా పంపిణీ చేశారు. చౌడుపల్లి, గరివంక, కన్నవరం, అన్నవరం, పిట్టలపాడు, వంతమర్రి, టెంకలపణుకుల, సారిక, గదబపాలెంకు చెందిన గిరిజనులకు పంపిణీ చేశారు.




# దివ్యాంగుల రక్షణ, భద్రతకు సీసీ కెమెరాలు

## బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: దివ్యాంగుల రక్షణ, భద్రత దృష్ట్యా స్థానిక దివ్యాంగుల ఇంటిగ్రెటెడ్ ఆశ్రమ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు. మంగళవారం ఆయన బ్రాండిక్స్ సంస్థ నిధులతో హై క్వాలిటీ సీసీ కెమెరాలను దివ్యాంగుల బాలలచే ప్రారంభించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల రక్షణ, భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు చాలా అవసరమన్నారు.

డివిఆర్, రికార్డింగ్ సదు పాయాలతో 6 సీసీ కెమెరాలను ఆశ్రమ పాఠశాలలో, ఆవరణలో ఏర్పాటు చేశామన్నారు.

ఈ ఆశ్రమ పాఠశాలకు చాలా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రెటేడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పియస్‌టి పట్నాయిక్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేవరాపల్లిలో బంద్ విజయవంతం

## ఆందోళనకారులు అరెస్ట్

దేవరాపల్లి : అంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన మోసం ,కేంద్రంలో మోడి సర్కార్ తీరుకు నిరసనగా వై సి పి అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు దేవరాపల్లి లో బంద్ విజయవంతం అయ్యింది .మండలంలోని పలు గ్రామల నుంచి వైసిపి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో మంగళవారం మండల కేంద్రానికి చేరుకుని బంద్ లో పాల్గొన్నారు .పార్టీ జెండాలను చేతబట్టి అందోళనకు దిగారు .బంద్ కు సహకరించాలని వైసిపి నాయకులు ముందుగానే కోరడంతో విద్యా సంస్థలు ,సినిమా హాల్ ,వాణిజ్య దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి .ఆర్టీసీ బస్లు తిరగకుండా వైసిపి కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసనలు తెలిపారు .అంతంత మాత్రంగానే తెరిసి ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ,బ్యాంకులను మూయించారు .ఆందోళనలో పాల్గొన్న 14 మంది వైసిపి ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేశారు .ఇటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ పి .నరసింహమూర్తి అధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో వైసిపి మండల అద్యక్షుడు కర్రి సత్యం ,యువజన నాయకులు బురే బాబురావు ,బూడి రవికుమర్ ,గుండెపు రాము ,గొర్లె గోవింద ,చొక్కాకుల రమణ ,గొర్లె తాతారావు ,సి హెచ్ .చంద్ర మోహన్ ,అదిరెడ్డి మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా బంద్ : కొండా రాజీవ్ గాంధీ అక్రమ అరెస్ట్



విశాఖపట్నం : ప్రత్యేక సాధన కొరకు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం నుండి డాబాగార్డెన్స్ మీదుగా జగదాంబ వరకు అన్ని వాణిజ్య సముదాయాలు బంద్ పాటించేటట్టు ఉద్యమాన్ని నడిపారు. ప్రత్యేక హోదా బంద్ లో భాగంగా మద్దిలపాలెం వద్ద కొండా రాజీవ్ గాంధీని పోలీసులు బలవంతంగా అక్రంగా అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఉద్యమాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఏవిధంగా అణిచివేస్తుందో చెప్పడానికి ఇవే సాక్ష్యాలు అని పార్లెమెంటులో హావభావాలతో నటించే టీడీపీ నాయకులూ ఆంధ్రాలో మాత్రం అక్రమ అరెస్టతో ఉద్యమాన్ని సమాధి చేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక హోదా ని సాధించి తీరుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మాసిపోగు రాజు కనకాల ఈశ్వర్ చెట్టిబోయిన విజయ్ సూర్య ప్రసాద్ విజయ్ బండి దేముడు శ్రీను రెడ్డి బాదమౌది వాసు ముజీఫ్ ఖాన్ మణికుమారి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో బంద్ విజయవంతం



గణేష్‌ను తీసుకెళ్తున్న పోలీసులు



ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ఆందోళన చేస్తున్న వైసిపి నాయకులు

నర్సీపట్నం : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల ధ్వంద్వ వైఖరిని నిరశిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మంగళవారం నర్సీపట్నంలో బంద్ పాటించారు. ఉదయం 4గంటల నుంచి ఆర్టీసి కాంప్లెక్స్‌కు చేరుకొని బస్సులను కదలనివ్వలేదు. దుకాణాదారులు స్వచ్ఛంధంగా మూసివేశారు. హోటళ్లు, పెట్రోల్‌బంకులు, సినిమా హాళ్లు తెరుచుకోలేదు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. ఆందోళన చేస్తున్న నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణతో పాటు కొంత మంది నాయకులను బలవంతంగా పోలీసులు స్టేషన్‌కు తరలించారు. దీనికి నిరశిస్తూ వైసిపి నాయకులు, కార్యకర్తలు టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు అశోక్‌కుమార్, దామోదర్‌లు పట్టణంలో విస్తృతంగా తిరిగారు.



ఆర్టీసి కాంప్లెక్స్‌లో నిలిచిపోయిన బస్సులు

# రాత్రి సమయాల్లో వైద్యం అందక రోగులకు తప్పని అవస్థలు

## గొల్లపల్లి ప్రభాకర్‌రావు




సబ్బవరం : ప్రభుత్వ 30 పడకల హాస్పిటల్‌లో పేరుపొందిన సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవు. సరైన సమయాల్లో వైద్య సేవలు లేవు. రాత్రి 7గంటలు దాటితే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌రావు కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. రాత్రి సమయంలో డాక్టర్స్ లేని కారణంగా రోగులకు ఎటువంటి ఆరోగ్య పరిస్థితి అయినా సరే హార్ట్ ఎటాక్, డెలివరీ కేసులు, పాము కరిచిన డాక్టర్స్ లేకపోవడం చేత విశాఖ కెజిహెచ్‌కి వెళ్ళాలంటే సబ్బవరం నుండి 40 కిలోమీటర్లు దూరంలో వున్న కెజిహెచ్‌కి తీసుకువెళ్ళవలసింది అని డిమాండ్ చేశారు.

ఉదయం 10గంటలకు తాపీగా డాక్టర్స్ వచ్చి రోగులకు తూతూమంత్రంగా తనిఖీ చేసి తన పని అయిపోయిందని, సాయంత్రం 4 గంటలకు వెళ్ళిపోతున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో వైద్యం అందుతుందని నిరుపేదలు అనుకుం టున్నారు. కాని రాత్రి 7గంటలు దాటితే వైద్యసేవలు లేవు. సంబంధిత అధికారులు స్పందించి రాత్రి సమయాల్లో డాక్టర్స్‌ని, వాచ్‌మెన్‌ని వేయవలసిందిగా కోరుతున్నారు.

# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదీ, లక్ష రూపాయల జరిమానా

విజయనగరం :భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదీ, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా మూడవ అదనపు సివిల్ జడ్జి ఇ.భీమారావు తీర్పు చెప్పారు. పూసపాటిరేగ మండలం చింతపల్లి పంచాయితీ, బర్రిపేటకు చెందిన మైలపల్లి అప్పన్నతో అదే గ్రామానికి చెందిన లక్ష్మితో ఆరేళ్ళ క్రితం వివాహమైంది. వీరికి ఇద్దఆరు ఆడపిల్లలు. ఈమె తరుచూ అనారోగ్యానికి గురి కావటం జరుగుతోంది. అయితే మరలా గర్భందాల్చింది. మళ్ళీ ఆడపిల్లే పుడుతుందని తనిఖీలు చేసినా లాభం లేదని అనుమానంతో భర్త ఆమెను హత్య చేయాలని భావించాడు. 2016 ఏప్రియల్ 8వ తేదీ రాత్రి ఆమె చనిపోయిందని బంధువులకు కబురు పంపాడు. వారు వచ్చి చూడగా మెడచుట్టూ గాట్లు ఉండటం గమనించారు. అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అది తెలిసిన అప్పన్న పరారైయ్యాడు. అయితే ఎప్పటికైనా తనను పోలీసులు పట్టుకుంటారని భావించి అదే నెల 11వ తేదీన చింతపల్లి గ్రామ రెవిన్యూ అధికారి ఎస్.కృష్ణారావు వచ్చి తన భార్యకు మరాలా ఆడపిల్లపుడుతుందని అందరు ముందు తాను చులకనౌతానని భావించి తానే ఆమెను గొంతు నులిమి చంపానని తెలిపాడు తదుపరి ఆ అధికారి పోలీసులకు ఇందితుడ్ని అప్పగించాడు. కేసు పూర్వాపరాలు పరిశీలించి సాక్ష్యల వాగ్మూలం ఆధారంగా ముద్దాయికి పై విధంగా తీర్పు చెప్పారు. ఇద్దరు ఆడపిల్లకు 50వేల వంతున జమ చేయాలని పేర్కొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



విజయనగరం: ఉత్తరాంధ్ర జల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. చదురుగుడిలో సుప్రభాత సేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు బంటుపిల్లి వెంకటరావు అమ్మవారికి పూలతో హారాలు చేసి, బాద్‌షా, లడ్డూలతో అలం కరించి నివే దించి ప్రసాద వితరణ చేశారు.


# వైసీపీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

## - ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

## - బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము




సబ్బవరం: వైసీపీ ఆధ్వర్యంలో సబ్బవరంలో బంద్ విజయవంతం అయింది. స్వచ్ఛందంగా వాణిజ్యసంస్థలు, దుకాణాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు ప్రత్యేక హోదా గురించి నిరసనగా బంద్ పాటించాయి. ప్రత్యేక హోదా గురించి వైసీపీ నాయకులు విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, మండలపార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు నాయకత్వాన ప్రత్యేక హోదా గురించి మంగళవారం బంద్ పాటించారు. మండల కేంద్రంలో ఉన్న వైసీపీ కార్యాలయం నుండి వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని మూడు రోడ్ల కూడలి వరకు, అక్కడి నుంచి అనకాపల్లి రోడ్డు చివరివరకు మండల కేంద్రం నుండి జోడుగుల్లువరకు నిరసన ప్రదర్శనలు తెలియజేస్తూ చివరగా మూడు రోడ్లకు వచ్చి మానవహారంగా నిలబడి ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత వనం అచ్చింనాయుడు, కొటాన కోటయ్య, కొటాన వెంకటరమణ, సత్యన్నారాయణరాజు, వడ్డాది అప్పలరాజు, ఎస్.బుజ్జి, ఎల్. కేశవరావు, టి.శేఖర్, పరవాడ రమణ తదితరులు పాల్గొన్నారు.



# బహుజన సమాజపార్టీ బలోపేతానికి కృష

విశాఖపట్నం: బహుజన సమాజపార్టీ బలోపేతానికి కృషి చేస్తామని రాష్ట్ర కార్యదర్శి బోను కృష్ణ అన్నారు. వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు పట్టపు రవి అధ్యక్షతన జిల్లా కార్యకర్తల సమావేశం జరిగిందని, పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ముందునుండి పార్టీ అడుగు జాడల్లో నడిచి పార్టీకి సేవలు చేస్తున్న సీనియర్ నాయ కులకు మరింత బాధ్యతలు అప్పగించి పలు పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా అడపాక దాలి రాజు, జిల్లా కార్యదర్శిగా వి.రమణ నియమితుల య్యారని వెల్లడించారు. ఈ సమావేశంలో భాను కృష్ణ, గంటా పాపారావు, మలువలస సూర్య నారాయణ, ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**టైటిల్ డీడ్ పోయినది**

మా తండ్రి గారైన తమిలిశెట్టి జోగిరెడ్డి S/O. గ్రంధాలు అను వారి టైటిల్ డీడ్ (భూమి యజమాని హక్కు పుస్తకం) పోయినది నాగులాపల్లి నుండి పిఠాపురం ఆటోలో వెళ్తుండగా మా తండ్రిగారి వెంటపెట్టుకుని వెళ్తున్న సంచి ఆటోలో మర్చిపోయి దిగి పోయారు.

టైటిల్ డీడ్ నెంబర్ : 564083

పట్టా నెంబర్ : 433

గల టైటిల్ డీడ్ ఎవరికన్నా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు సమాచారం ఇవ్వగలరు.

తమిలిశెట్టి నూక రెడ్డి S/O జోగి రెడ్డి
నాగులాపలి (గొల్లపేట)
DNo : 2-124 కొత్తపల్లి మండలం
ఫోన్ : 95535 05228

# విజయభాను

## సంపాదకీయం

### ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తం

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అందుకు సమాయత్తమవుతున్నదని వర్కింగ్ కమిటీ చర్చలో స్పష్టమైంది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి స్వీకరించిన తరువాత ఆయన అధ్యక్షత వహించి మొదటి వర్కింగ్ కమిటీ సమావేశమిది. మిత్రపక్షాలతో పొత్తు విషయాన్ని రాహుల్ గాంధీ చూసుకుంటారనేది వర్కింగ్ కమిటీ నిర్ణయం. మిత్ర పక్షాలతో చర్చల కోసం పార్టీ అధ్యక్షుడు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలకు కొన్ని స్పష్టమైన సంకేతాలను ఇచ్చినట్టయింది. జాతీయ రాజకీయా లలో సోనియా గాంధీకి ఉన్నంత ఆమోదనీయత రాహుల్‌కు లేదు. కానీ వర్కింగ్ కమిటీ నిర్ణయాల ప్రకారం ఇకముందు యూపీయేకు కేంద్ర బిందువుగా సోనియా ఉండకపోవచ్చు. ప్రతిపక్షాలు రాహుల్‌తోనో లేదా ఆయన నియమించిన కమిటీతోనే వ్యవహరించాల్సి ఉంటుంది. ఎంత గాంభీర్యాన్ని ప్రదర్శించినప్పటికీ, తమకు సొంతంగా మెజారిటీ రాదనేది కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గ్రహించింది. అందుకే ఎన్నికల ముందే పొత్తుల విషయం చేపట్టింది. అయితే ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌గాంధీయే ఉంటారనేది కూడా స్పష్టం. ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌ను అంగీకరిం చాలనేది పొత్తు పెట్టుకోవడానికి ప్రధాన షరతుగా కనిపిస్తున్నది. కేంద్రంలో అధికారం చేపట్టడానికి లోక్‌సభలో కనీసం 273 స్థానాలుండాలె. కానీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న సీట్లు 48. లోక్‌సభలో కనీసం ప్రతిపక్ష హోదా పొందలేక పోయింది. రాష్ట్రాలలో అధికారం విషయానికి వస్తే, పంజాబ్‌తో పాటు చిన్న రాష్ట్రమైన మిజోరంలో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ముక్కులా ఉన్నది. ఇక బీజేపీ గత ఎన్నికలలో సొంతంగా అధికారం చేపట్టడానికి అవసరమైనన్ని సీట్లు గెలుచుకున్నది. అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఎదురీది అధికారం చేజిక్కించు కున్నది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బీజేపీ వ్యతిరేకత మూలంగా తాము అధికారానికి రాగలమని కాంగ్రెస్ పార్టీ భావిస్తుండవచ్చు. కానీ అది ఎంతవరకు సాధ్యమో తెలువదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మిత్రపక్షాల మెప్పు పొందడానికి చాలా మెట్లు దిగిరావలసి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ బలహీనత దృష్ట్యా, ప్రస్తుతానికి మిత్రపక్షాలకు ప్రధాని పదవి వదులుకోవడానికి సిద్ధమనే సంకేతాలు ఇవ్వవలసింది. భవిష్యత్తులో బీజేపీని బలహీనపరిచి, తాము బలపడినప్పుడు ప్రధాని పదవిని పొందవచ్చుననే దీర్ఘకాలిక దృష్టి ఉండాల్సింది. సీట్ల పెంపకంలో కూడా ఉదారంగా వ్యవహరించడమే కాంగ్రెస్ పార్టీ వైఖరిగా ఉండాలె. కాంగ్రెస్ పార్టీతో పొత్తు విషయంలో ప్రాంతీయ పార్టీలు వెనుకాడటానికి ప్రధాన కారణం రాహుల్ గాంధీ నాయకత్వమే. సార్వత్రిక ఎన్నికల సంగ్రామం మోదీకి, రాహుల్‌కు మధ్య పోటీగా కనిపించకూడదనేది ప్రాంతీయ పార్టీల అభిప్రాయం. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో ఉనికిని కలిగి ఉన్నప్పటికీ, దానిని అనుకూలాంశంగా మార్చుకునే పరిస్థితి లేదు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చను బట్టి చూస్తే, బీజేపీ పరిపాలనపై వ్యతిరేకత ఆధారంగా తాము అధికారంలోకి రావాలనే ఆలోచన కాంగ్రెస్ నాయకత్వానికి ఉన్నదని స్పష్టమవుతున్నది. ఈ ముతక ఆలోచనా ధోరణినే టీఆర్‌ఎస్ నేత, ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యతిరేకిస్తున్నారు. ఏదో పార్టీపై వ్యతిరేకత ద్వారా తమ కూటమి గెలువాలని ఆయన కోరుకోవడం లేదు. ప్రాంతీయ పార్టీలకు స్పష్టమైన నిర్మాణాత్మక ఎజెండా ఉండాలనే ది కేసీఆర్ భావన. వ్యవసాయం సంక్షోభం మొదలుకొని సమాజాన్ని పీడిస్తున్న సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలతో కూడిన ఎజెండాను ఫెడరల్ ఫ్రంట్ చేపట్టాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోమని ఎవరూ చెప్పడం లేదు. కానీ ఫెడరల్ ఫ్రంట్ కార్యరూపం దాల్చినప్పుడు- ఎన్నికల ముందు లేదా ఆ తరువాత ఆ కూటమితో ఏ విధంగా వ్యవహరించాలనే అవగాహన కాంగ్రెస్ పార్టీకి ఉండాలె. తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ జనవరి 19న కోల్‌కతాలో ఫెడరల్ ఫ్రంట్ సభను నిర్వహిస్తామని ప్రకటించారు. అయితే పశ్చి మబెంగాల్‌లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా అన్ని స్థానాలకు పోటీ చేస్తామని చెప్పారు. మమతా బెనర్జీ దృష్టిలో ఫెడరల్ ఫ్రంట్ అంటే జాతీయ స్థాయిలో సంకీర్ణమే

## కేజీహెచ్ మెడికల్ స్టోర్స్‌లో ఏసీబీ సోదాలు

విశాఖపట్నం : కేజీహెచ్ మెడికల్ స్టోర్స్‌లో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది విధులకు హాజరవుతున్న సమయాలపై ఆరా తీశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. ఈశ్వరరావుతో పాటు సిబ్బంది ఇళ్లలోనూ సోదాలు చేపట్టారు. విశాఖ, యలమంచిలిలో 8 చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అలాగే మందులు పంపిణీ చేస్తున్న గుంటూరు మెడికల్ సప్లయిర్ ఏజెన్సీలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి.



## అనకాపల్లిలో వైసిపి బంద్ ప్రశాంతం




అనకాపల్లి: పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు 100 మందిని అరెస్టు చేసి స్టేషన్‌కి తరలిం చారు. తర్వాత సొంత పూచికత్తుపై విడుదల చేసారు. వైసిపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రబంద్‌లో భాగంగా పట్టణంలో మంగళవారం జరిగిన బంద్ జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాధ్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదాపై వైసిపి నాయకులు జగన్మోహన్‌రెడ్డి అలుపెరుగని పోరాటం గత నాలుగేళ్లుగా చేస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హెూదాపై రాస్తారోఖోలు, బంద్‌లు, దర్నాలు, అనేక మార్లు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చేప్తారని అన్నారు. పార్లమెంట్‌లో దేశప్రదాని మోడీ సైతం ప్రత్యేక హెూదా ఇస్తానని, ప్రకటించారని, అయితే చంద్రబాబునాయుడు ప్రత్యేక హెూదా వద్దు అని, ప్యాకేజీ కావాలని చెప్పి నాలుగేళ్లు బిజేపితో కలిసి కాపురం చేసిన తెలుగుదేశం నాయకులు ఈరోజు ప్రత్యేక హెూదాపై చేస్తున్న పోరాటం ప్రజలు ఎలా నమ్మగలరని ఆయన హేలన చేసారు. నెహ్రూచౌక్ జంక్షన్‌లో మానవహారం నిర్వహించి, భైఠాయించి నినాదాలు చేసారు. వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త వరుదు కళ్యాణి మాట్లాడుతూ ప్రత్యేక హెూదాపై, శాంతియుతంగా చేస్తున్న వైఎస్ఆర్‌పార్టీ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు జగనన్నకు పట్టం కడతారని, తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. నిజాయితీ నిష్పక్షపాతంగా, రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, పోరాడుతున్న, జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే కొండంత అండగా నిలుస్తారని, ఇప్పటికైనా బిజేపి ప్రభుత్వం ప్రత్యేక హెూదా ప్రకటించాలని, ఆమె కోరారు. అనంతరం నెహ్రూచౌక్ జంక్షన్‌లో బైటాయించి, నినాదాలు చేస్తున్న వైసిపి నాయకులను గుడివాడ అమర్‌నాధ్, దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, వరుదు కళ్యాణీలను పోలీసులు బలంవంతంగా అరెస్టు చేసి జీప్‌పై పోలీస్ స్టేషన్‌కి తరలించారు. దీంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు జాజుల రమేష్, ఆడారి నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణఅప్పారావు, గైపూరి రాజు, నారిపిన్ని చంద్రశేఖర్, ఆడారి సూరిఅప్పారావు, భీశెట్టి జగన్, పాలమరశెట్టి మురళీ కృష్ణ, మామిడి నూకరాజు, గొర్లి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆకాంక్షలోనూ కలిసిరాని(రాజకీయం) పార్టీలు

కాకినాడ : రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర బంద్ తూర్పు గోదావరి జిల్లాలో విజయవంతమైంది. ప్రశాంత వాతా వరణంలో నిర్వహిస్తున్న బంద్ విషయంలో ఎక్కడిక్కడ పోలీసులు అడ్డుకుని అరెస్టులు చేయడం పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రం హోదా విషయంలో కప్ప దాటుడు వైఖరి అవలంభిస్తుంటే, అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి వంతపాడుతూ ప్రత్యేక హోదాను ప్రక్కన పెట్టి ప్యాకేజీని స్వాగతించారు. కాని అధికార టి.డి.పి కూడా కేంద్రాన్ని విభేదిస్తూ ప్రత్యేక హోదా రాగాన్ని అందుకుంది. ఈ క్రమంలో ప్రతిపక్ష వై.సీ.పీ హోదా ఆకాంక్షను సజీవంగా ఉండేటట్లు గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఉధ్యమాలు చేసారు. గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మద్దతిచ్చిన పవన్‌కళ్యాణ్ కూడా రాజ్య సభసీటు కోసమే మద్దతిచ్చానని, టి.డి.పి అంటే ఎప్పుడో నమ్మకం పోయిందని ఇటీవలే వ్యాఖ్యా నించారు. కాని బంద్‌కు దూరంగా ఉండటంపై ప్రజలనుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ చట్టంలో చేర్చి ఉంటే హోదా వచ్చి ఉండేదని అనేక వేదికలపై మన నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారనడంలో అతిశయోక్తి లేదు. అందు చేతనే కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్న వాదనలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవలే కాంగ్రెస్ కూడా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మోసం చేసాయని, తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని కొత్త పల్లవిని అందుకుంది. కాని కాంగ్రెస్ కూడా బంద్‌కు దూరంగా ఉండటంపై ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.ఈక్రమంలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

-ప్రత్యేక హోదాకై బంద్ వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశంపార్టీ తెగ బాదపడిపోతున్నారు. హోదాను అటకెక్కించిన టి.డి.పి ధర్మపోరాట దీక్ష పేరుతో వందలాది ఆర్టీసీ బస్సులను తరలించుకుపోయినప్పుడు ప్రజల ఇబ్బందులు గుర్తుకు రాలేదా, గత నాలుగు సంవత్సరాలుగా హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్నది మీరు కాదా

-గండేపల్లి రామారావు(బాబి)(వై.సీ.పీ నాయకులు-పిఠాపురం)

## కవి సమయం

### మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - బోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం


మాసం : నిజ జ్యేష్ట ; తిథి : త్రయోదశి రా.8.40; మూల రా.7.20; సా.వ.5.35ల 7.20.

బుధవారం 25-07-2018

**మేషం :** ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం :** ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం :** ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి. **సింహం :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య :** స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల :** స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం :** కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు :** ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం :**ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం** :గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపా రాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. **మీనం :** ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## సంకీర్తన

### కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

### శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



# వైకాపా బంద్ పాక్షికం..





**మొదటి పేజి తరువాయి :**

మీడియాతో మాట్లాడుతూ.. బంద్‌కు అన్ని వర్గాలు సహకరించాయి. ప్రభుత్వం పోలీసులతో బంద్‌ను అణచివేయాలని చూసింది. హోదాపై చిత్తశుద్ధి ఉంటే పోలీసులతో దాడులు ఎందుకు చేయిస్తారు. హోదాను ఏ పార్టీ ఇస్తే ఆ పార్టీకే కేంద్రంలో మద్దతిస్తాం. హోదా కోసం ఢిల్లీతో పోరాటమే మా ధ్యేయం. కేసులున్నాయని చంద్రబాబు కేంద్రంతో, టీఆర్‌ఎస్‌తో లాలూచీ పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రజల్లోకి వెళ్తోందని టీడీపీ భయపడుతుంది. ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ, టీడీపీలు గత ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. ఎన్నికలు పూర్తవ్వగానే మాట మార్చాయి. మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో డ్రామాలు మొదలుపెట్టారు. అప్పుడు, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ఒకే మాటపై ఒంటరి పోరు కొనసాగిస్తోంది.

టీడీపీ హోదాపై ఇప్పటికైనా తన వైఖరిని వెల్లడించాలి. హోదా కోసం వైఎస్సార్‌సీపీ ఎంపీలు మాట తప్పకుండా పదవులను వదిలేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక హోదా వద్దు ప్యాకేజీనే కావాలన్నారు. పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ మాట్లాడిన అంశాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల నుంచి చెబుతున్నారు. కానీ టీడీపీ నేతలు అప్పుడు వైఎస్సార్‌సీపీని హేళన చేశారు. రాష్ట్రం నష్టపోతుందని చెబుతున్నా పట్టించుకోలేదు. రానున్న కాలంలో మరిన్ని పోరాటాలకు ప్రజలు సహకరించాలి. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం పూర్తి చేయడానికి వైఎస్సార్‌సీపీ కట్టుబడి ఉందని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధనలో చంద్రబాబు నాయుడు మోసాలు, కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు తీరును వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బంద్‌లో పాల్గొంటున్నారు. ఏపీ బంద్‌ను విఫలం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులను అరెస్ట్ చేయిస్తోంది. పలువురు నాయకులను గృహనిర్బంధంలో ఉంచింది.

## మూతపడిన విద్యా వ్యాపార సముదాయాలు

ప్రత్యేక హోదా ఉద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఏపీ బంద్‌ను విఫలం చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులను అరె- స్ట్ చేసింది. ప్రతి జిల్లాలోనూ వందల సంఖ్యలో కార్యకర్తలు అరెస్ట్ చేశారు. పలువురు నాయకులను గృహనిర్బంధం చేశారు. ఉదయం నుంచి కార్తకర్తలపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. మహిళా కార్యకర్తలను కూడా విచక్షణారహితంగా లాక్కెళ్లి అరెస్ట్ చేశారు.

**నిరసన అనేది రాజకీయ పార్టీల హకు**
**ఖండించిన జనసేన**

కాగా, ఏపీ బంద్ నేపథ్యం వైఎస్సార్‌సీపీ నేతల అరెస్టులను జనసేన పార్టీ ఖండించింది. వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ బంద్‌ను ప్రభుత్వం అణచివేయాలని చూస్తోందని, ప్రజాస్వామ్యంలో నిరసన అనేది రాజకీయ పార్టీల హక్కు అని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**బంద్‌లో విషాదం..**
**వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి**

హోదా కోసం శాంతియుతంగా నిర్వహిస్తోన్న రాష్ట్ర బంద్‌లో విషాదం చోటుచేసుకుంది. హోదా కావాలని నిరసిస్తూ బుట్టాయిగూడెంలో బంద్‌లో పాల్గొన్న

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాకి దుర్గారావు మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తెల్లం బాలరాజుతో కలిసి బంద్‌లో పాల్గొన్న పార్టీ కార్యకర్త దుర్గారావును పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగానే దుర్గారావు మృతిచెందారు. దుర్గారావు స్వస్థలం బుట్టాయిగూడెం మండలం కృష్ణాపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**జననేత వైఎస్ జగన్ దిగ్భ్రాంతి**

హోదా కోసం తలపెట్టిన ఏపీ బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త కాకి దుర్గారావు మృతిపట్ల వైఎస్ జగన్‌తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్గారావు కుటుంబానికి జననేత తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. హోదా పోరులో దుర్గారావు అమరుడయ్యారని పేర్కొన్నారు.

**దుర్గారావు మృతికి ప్రభుత్వమే కారణం : బొత్స**

ప్రత్యేక హోదా పోరాటంలో అమరుడైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాకి దుర్గారావు మృతి పట్ల ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోదా కోసం నిర్వహించిన బంద్‌ను టీడీపీ అణగతొక్కే యత్నం చేసిందని మండిపడ్డారు. హోదా కోసం పోరాటం చేస్తుంటే ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ఆరోపించారు. దుర్గారావు చనిపోవడానికి చంద్రబాబు ప్రభుత్వమే కారణమని బొత్స పేర్కొన్నారు.

**టీడీపీ ఎంపీలనూ నిలదీయాలి**
**వైఎస్సార్ సీపీ నేత కొలుసు పార్థసారథి**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తాము రాష్ట్ర వ్యాప్త బంద్ చేస్తుంటే, ప్రధానమంత్రిని నిలదీయకుండా టీడీపీ ఎంపీలు టైంపాస్ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నేత కొలుసు పార్థసారథి విమర్శించారు. విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 5 కోట్ల ఆంధ్రులకు హోదా దొంగ ఎవరో తెలిసిపోయిందన్నారు. చంద్రబాబు హోదా దొంగ అని వ్యాఖ్యానించారు. బంద్‌ను నిర్వీర్యం చేయడానికి చంద్రబాబు విశ్వప్రయత్నాలు చేశారని, హోదా నినాదం గొంతు నొక్కేందుకు కుట్ర చేశారని ఆరోపించారు.

**బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అరెస్ట్**

**బంద్‌లో పాల్గొనేందుకు వెళుతున్న** పీఏసీ చైర్మన్, డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు జిల్లా బేతంచర్లలో బుగ్గన నివాసం వద్ద ఉదయం నుంచి పోలీసులు హల్ చల్ చేశారు. బంద్‌లో పాల్గొనేందుకు ఇంటి నుంచి బయటకు రాగానే బుగ్గనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరగడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.







# పారిశ్రామికప్రాంతంలో బంద్ ప్రసాంతం

## -ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించేవరకు పోరాటం ఆగదు : వైకాపా






గాజువాక: పారిశ్రామికప్రాంతంలో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర బంద్ ప్రసాంతంగా ముగిసింది. ఏపీకి ప్రత్యేకహెూదా, విశాఖ కేంద్రంగా ప్రత్యేకరైల్వేజోన్ కావాలంటూ మంగళవారం వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకహెూదా ఆధ్రుల హక్కు అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్రను నిర్వహించారు. పాతగాజువాక నుంచి వంటిల్లు, సినిమాహాల్‌కూడలి, కుంచమాంభ మీదుగా ప్రదానరహదారిగుండా పాదయాత్రను నిర్వహించారు. అయితే బంద్ నిర్వహించిన ఆందోళనకారులను సౌత్ సబ్‌డివిజన్ ఏసీపి ఆద్వర్యంలో గాజువాకపోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ఈ సంధర్భంగా గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహెూదా ప్రకటిస్తామని ఎన్నికలముందు భాజపా హామీ ఇచ్చిందని అయితే ఇచ్చిన హామీని నిలబెట్టుకొలేదని దీనివలన ఏపీ అనేక విధాలుగా నష్టపోవలసివస్తుందని విమర్శించారు. ప్రత్యేక హెూదా సాధించడంలో తెదేపాప్రభుత్వం కేంద్రంతో కుమ్మక్కై ప్రత్యేకప్యాకేజిఅని ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు తేదేపా యుటర్న్ తీసుకొని ప్రత్యేహెూదా అంటూ దొంగపోరాటాలు చేస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

గత నాలుగు సం.లుగా వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ ఆధ్వర్యంలో పత్యేకహెూదా కోసం అనేక రకాలుగా పోరాటాలు చేస్తుందని, ఏపీకి ప్రత్యేకహెూదా ప్రకటించేవరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ బంద్‌లో వైకాపా నేతలు మార్ధపూడి పరదేశి, నక్కావెంకటరమణ, వెంపాడ అప్పారావు, శ్రీనివాస్‌గౌడ్, రాజానవెంకటరావు, ఉరుకూటి అప్పారావు, ధర్మాలశ్రీనివాసరెడ్డి, వారాధివెంకటరమణ, రోజారాణి, శాంతికుమారి, కటికలకల్పన, కార్యకర్తలు వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ పాటిస్తుంటే అరెస్టులు చేయడం సిగ్గుచేటు

**మొదటి పేజి తరువాయి :**



సిగ్గుచేటని రోజా నిప్పులు చెరిగారు. చంద్రబాబు ఆదేశాలతో పోలీసులు ఉద్యమాన్ని అణచి వేయాలని చూడటం నీచమైన చర్య అని మండిపడ్డారు. ప్రత్యేక హోదా కావాలని చంద్రబాబుకు లేదన్నారు. ఢిల్లీలో బీజేపీతో చంద్రబాబు లాలూచీ పడ్డారని ధ్వజమెత్తారు. అవినీతిలో టీడీపీ కూరుకు పోయిందన్నారు.

కుప్పం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో బస్సులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. పలమనేరులో వైఎస్సార్‌సీపీ ఇంచార్జి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యం లో బంద్ కొనసాగుతోంది. తుమ్మలగుంటలో బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి యంఆర్ పల్లె పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**పలు స్టేషన్లు తిప్పుతున్నారు అంబటిపై అమానుషం**

బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబును గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను స్టేషన్లు మారుస్తూ తిప్పుతున్నారు. మొదట సత్తెనపల్లి నుంచి ముప్పాళ్ల తీసుకెళ్లారు. తర్వాత రాజుపాలెం పీఎస్‌కు తరలించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని నరసరావు పేట నుంచి నాదెండ్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

కొనసాగిన అరెస్టుల పర్వం

జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగింది. చిలకలూరిపేటలో మర్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో నాలుగు గంటల నుంచే బస్టాండు ఎదుట కార్యకర్తలు ధర్నాకు దిగారు. వినుకొండ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ఏపీ బంద్ నిర్వహిస్తున్నారు. తెనాలిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ నేత అన్నాబత్తుని శివకుమార్, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. గుంటూరులో బస్సులను అడ్డుకున్న ఎమ్మెల్యే ముస్తఫా, మేరుగ నాగార్జున, ఎల్.అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, శ్రీకృష్ణదేవరాయలు, కిలారు రోశయ్యల, రేపల్లెలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణను పోలీసులు అరెస్టు చేశారు. నరసరావుపేటలో బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

# బంద్ నష్టం వైసీపీ నేతలు భరిస్తారా?

## పార్లమెంటులో పోరాటం మాని... రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటారా?

## బీజేపీతో కుమ్మక్కు రాజకీయాలు మానుకోండి...

### వైసీపీ బంద్‌పై మండిపడిన మంత్రి భూమా అఖిల ప్రియ



అమరావతి: ప్రతికూల పరిస్థితుల్లోనూ రెండంకెల అభివృద్ధిని సాధిస్తూ, ఇపుడిపుడే ఆంధ్రప్రదేశ్ ప్రగతి సాధిస్తుంటే, దాన్ని చిదిమేసేందుకు వైసీపీ అరాచకాలు చేస్తోందని మంత్రి భూమా అఖిల ప్రియ మండిపడ్డారు. కేంద్ర బీజేపీతో వైసీపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తోందని ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 18 లక్షల కోట్లు. ప్రతిరోజు వస్తు సేవల వల్ల రాష్ట్ర సంపత్తి రూ. 2,190 కోట్లు. ఒక రోజు బందు వల్ల ఈ వస్తు సేవలన్నీ ప్రభావితమవడమే కాకుండా, మళ్ళీ సామాన్య స్థితికి చేరుకోవడానికి 3 రోజులు పడుతుంది. ఈ నష్టం అంతా ఎవరు భరిస్తారు? అసలే రాష్ట్రానికి నిధులు ఇవ్వక, హోదా ఇవ్వక, బడ్జెట్ లోటు పూరించక, నెలకొల్పాల్సిన సంస్థలు ఇవ్వక ఒక పక్క కేంద్రం చేటు చేస్తోంది. ఇపుడు వైసీపీ బందు వల్ల ఆంధ్రప్రదేశ్ మరింత కుదేలు అవుతోందని అఖిల ప్రియ ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యాపార ఉత్పత్తులు, రవాణా సేవలు, సరుకుల రవాణాపై ప్రతి రోజు 115 కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్రానికి వస్తుంది. ఈ ఒక రోజు బందు వల్ల ఈ ఆదాయం అంతా నష్టమే కాకుండా, వ్యాపారుల టర్నోవర్ ఆరేడు రెట్లు అంటే దాదాపు 700 కోట్ల రూపాయల నష్టం జరుగుతుంది. బంద్ వల్ల కార్మికుల రోజువారీ కూలీ, ఫ్యాక్టరీ కార్మికుల నష్టాలను ఎవరు భరిస్తారు? అని మంత్రి భూమా అఖిల ప్రియ ప్రశ్నించారు.

ఒక్క ఏపీఎస్ ఆర్టీసీకే నిత్యం 13 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. బందు వల్ల కనీసం 30 శాతం కూడా బస్సులు నడపగలిగినా 8 కోట్ల రూపాయల నష్టం వస్తుంది. ఇక ప్రయాణికుల కష్ట నష్టాలను ఎవరు భరించాలి? అని ప్రశ్నించారు.

అక్వా ఉత్పత్తుల్లో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. అసలే అమెరికా, యూరప్ మార్కెట్లో డిమాండు తగ్గి అక్వా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ బందు వల్ల అక్వా ఉత్పత్తుల రవాణా ఆగిపోయి, విదేశీ మారకద్రవ్యానికి గండి పడుతోంది. అక్వా ఉత్పత్తులు ప్రాసెసింగ్ కోసం ఫ్యాక్టరీకి రాకుండా అడ్డుకుంటున్నారు. ఒక్క రోజులో పాడైపోయే ఇలాంటి ఆహార ఉత్పత్తుల నష్టంను వైసీపీ నేతలు భర్తీ చేస్తారా? కేంద్రం లాగా మీరు కూడా రాష్ట్రంపై కక్ష సాధిస్తారా? అని వైసీపీ నేతలను నిలదీశారు.

ఎన్నో ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, విద్యా సంస్థలు ఒక రోజు మూతపడితే, కార్మికులకు, విద్యార్థులకు, ప్రగతికి ఎంతో నష్టం. అంతేకాకుండా వాటిపై ఆధారపడి బతుకున్న వారికి కూడా ఎంత కష్టం? ఎంత నష్టం? జపాన్ వంటి దేశాల్లో నిరసన తెలపాలంటే, ఎక్కువ పని గంటలు పనిచేసి, ఉత్పత్తని మరింత పెంచి నిరసన తెలుపుతారు. ఢిల్లీలో పోరాడి పార్లమెంటును, కేంద్రాన్ని స్థంభింపచేయాల్సిన మీరు... మీ నిరసనను ఢిల్లీలో తెలపాల్సింది పోయి..ఇక్కడ అరాచకం సృష్టిస్తారా? మన కళ్లు మనమే పొడుచుకున్నట్లు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటారా?

బిజెపి కుమ్మక్కయి రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడ్డుకుంటున్నారు... ఇపుడిపుడే రెండంకెల అభివృద్ధిని సాధిస్తున్న నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నారని ఏపీ పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిల ప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పవన్ కల్యాణ్‌పై జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు



రాజమహేంద్రవరం: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తూర్పు గోదావరి జిల్లా పాదయాత్రలో ఉన్న జగన్ ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌పై వ్యక్తిగత, రాజకీయ జీవితంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పవన్ రాజకీయాలపై మాట్లాడటం, వినడం మన ఖర్మ అన్నారు. విలువలు లేని పవన్ మాట్లాడితే సమాధానం చెప్పాలా? అని ప్రశ్నించారు. పవన్‌కు విలువలు ఎక్కడున్నాయి? ఆయనకు నలుగురు.. నలుగురు భార్యలు అన్నారు. కొత్త కారు మార్చినట్టు భార్యల్ని మారుస్తాడని ఆరోపించారు. నాలుగేళ్లు, ఐదేళ్లకోసారి భార్యను మారుస్తాడంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. పవన్‌లా బహుభార్యత్వం వేరొకరికి ఉంటే జైలులో వేసేవారన్నారు.

## బీజేపీతో చంద్రబాబు లాలూచీ

### నగిరి ఎమ్మెల్యే ఆర్కే రోజా



తిరుపతి: బీజేపీతో ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు లాలూచీ పడ్డారని నగరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం చేపట్టిన రాష్ట్ర బంద్‌లో పాల్గొన్న ఆమెను పుత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోజా మట్లాడుతూ... చంద్రబాబు ఆదేశాలతో పోలీసులు ఉద్యమాన్ని అణచి వేయాలని చూడటం నీచ రాజకీయమని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా కావాలని చంద్రబాబుకు లేదన్నారు. ప్రత్యేక హోదా కోసం బంద్ పాటిస్తుంటే అరెస్టులు చేయటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. మీరు చేసిన దొంగ దీక్షలకు పోలీసుల రక్షణ కావాలి. ప్రత్యేక హోదా సాధించేందుకు నాలుగున్నరేళ్లుగా పోరాటం చేస్తున్న మమ్మల్ని మాత్రం అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు.

**కలిగిరి ఎస్ఐ దాష్టీకం**

చిత్తూరు జిల్లా పీలేరులో బంద్ చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై ఎస్ఐ శ్రీనివాస్ రౌడీయిజం ప్రదర్శించారు. ఆందోళకారులను విచణారహింగా కొట్టడమే కాకుండా ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించారు.

ఎస్ఐ తీరుకు నిరసనగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు.

## ప్రధానిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై కాంగ్రెస్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని పేర్కొంటూ కేంద్రంపై తెదేపా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతున్న సమయంలో వారిద్దరూ సభను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ సభాపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే తన నోటీసుల్లో పేర్కొన్నారు.

ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు ఫిర్యాదు చేశారు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోళ్లపై సభను తప్పుదోవ పట్టించారని ఖర్గే పేర్కొన్నారు.

## కాలు బెణకడంతో ఇబ్బంది పడుతున్న పవన్



అమరావతి : పశ్చిమగోదావరి జిల్లాలో పోరాట యాత్రకు వెళ్లిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాలు బెణికింది. భీమవరంలోని ఎన్‌డీ ఫంక్షన్ హాలులో బస చేసిన ఆయనను కలిసేందుకు అక్కడికి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. వారిని కలిసేందుకు వెళ్తున్న సమయంలో నేల తడిగా ఉండటంతో ఆయన కుడికాలు బెణికింది. వెంటనే బ్యాండేజీతో కట్టు వేశారు. అయితే, ఆ నొప్పితోనే ఆయన కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. అనంతరం వైద్యులు అక్కడికి చేరుకొని పవన్ కాలికి పరీక్షలు నిర్వహించారు. కాలుకు క్యాప్ వేసిన వైద్యులు స్వల్ప విరామం అవసరమని పవన్‌కు సూచించారు.

### విద్యార్థులకు చదువుతో పాటు

# నాయకత్వ లక్షణాలు ముఖ్యం

### పెన్ స్కూల్లో స్టూడెంట్స్ కౌన్సెల్ ఏర్పాటు

### ఘనంగా నిర్వహించిన పెన్‌స్కూల్ ఇన్వెస్టర్ ఉత్సవం



విశాఖ సిటీ: నగరంలోని పలు విద్యా సంస్థల్లో ఉన్నత విద్యా సంస్థగా పేరుగాంచిన పెన్ స్కూల్‌లో స్టూడెంట్ కౌన్సెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక కళాభారతిలో మంగళవారం సాయంత్రం పెన్ స్కూల్ ఇన్వెస్టర్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. ముందుగా పెన్ స్కూల్ కరస్పాండెంట్ మరియు చైర్‌పర్సన్ అనితా పెరేరా సహా ముఖ్య అతిథిగా హాజరైన బి. పద్మజ జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అనీతా పెరేరా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు కూడా అవసరమని,గడచిన 36 సంవత్సరాలుగా పెన్ స్కూల్‌లో నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

అనంతరం స్కూల్ వైస్‌పర్సన్ తేజ్ పేరేరా మాట్లాడుతూ నాయకత్వం అనేది ముందుగా తనకు తాను మంచిమార్గంలో నడుస్తూ తోటి విద్యార్థులను కూడా మంచి మార్గంలో నడిపేవాడే నాయకత్వ బాధ్యతలను పరిపూర్ణంగా నెరవేర్చగలరని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రియా లెర్నింగ్ అండ్ రీసెర్చ్ ప్రై. లిమిటెడ్ రీజనల్ మేనేజర్ పద్మజ మాట్లాడుతూ లీడర్ అనే వాడు అందరికీ మార్గదర్శకంగా ఉండాలని అన్నారు.

అనంతరం 2018-19 సంవత్సరానికి గాను పెన్‌స్కూల్ స్టూడెంట్ కౌన్సెల్‌లో భాగంగా ఎంపిక కాబడిన స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ మరియు హౌస్ కెప్టెన్ (బ్లూ, ఎల్లో, గ్రీన్, రెడ్) డిసిప్లెన్ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్‌గా ఎంపిక కాబడిన విద్యార్థులకు బ్యాడ్జీలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేసి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కంచరపాలెం : జివిఎంసి 40 వ వార్డు పరిదిలో పలు అభివృద్ధి పనులకు సంబందించి ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈమేరకు గ్రీన్ గార్డెన్, పార్వతినగర్ ప్రాంతాల్లో సమీపంలో 24 లక్షల వ్యయంతో బీటీ రోడ్ మరమతు పనులు అలాగే ఎన్ ఎస్ డబ్ల్యు కాలువలు, కల్వర్ట్ పనులకు సంబందించి శంకుస్థాపన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబందిత గుత్తేదారునికి సూచించారు. నియోజకవర్గం పరిది ఎటువంటి అబివృద్ధి పనులు చేపట్టాలన్న స్థానిక ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలి అన్నారు కార్యక్రమంలో జివిఎంసి జోన్ -4 ఈ. ఈ నర్సింహరావు , వర్క్స ఎ.ఈ గుప్తా టీడీపి అర్బన్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, వార్డు టీడీపీ అద్యక్షులు జాకీరుద్దీన్, కాళ్ళ ఆదిబాబు, ఈసారపు మంగమ్మ డాక్యార్డ్ శ్రీను పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గున్నారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750


# రుజువు చేస్తే ఇప్పుడే రాజీనామా చేసి పోతా

### ప్రత్యేక హోదా ఇవ్వొద్దని ఆర్థిక సంఘం చెప్పిందనడంపై సీఎం రమేశ్



దిల్లీ: రాజ్యసభలో కేంద్రమంత్రులు ప్రకాశ్ జావడేకర్, పీయూష్ గోయల్ సత్య దూరమైన విషయాలు మాట్లాడుతున్నారని తెదేపా ఎంపీ సీఎం రమేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన తెలుగులో మాట్లాడారు. పలువురు సభ్యులు మాట్లాడిన తర్వాత కేంద్ర ఆర్థిక శాఖమంత్రి పీయూష్ గోయల్ గతంలో చెప్పిన విషయాలనే మళ్లీ చెబుతూ విభజనకు ముందు రాష్ట్రంలో విద్యా సంస్థలు లేవన్నట్టుగా మాట్లాడటంపై రమేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రకాశ్ జావడేకర్ యూనివర్సిటీల ఏర్పాటు గురించి చెప్పారు. ఇన్‌స్టిట్యూట్‌లన్నీ హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు. రాష్ట్రం కొత్తది, అక్కడ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలంటే ఏపీ ప్రభుత్వం రూ.12 కోట్ల విలువైన స్థలం ఇచ్చింది. విద్యా సంస్థల ఏర్పాటుకు రూ.14వేల కోట్లు ఖర్చవుతుంది. ఇప్పటివరకు 8-9 సంస్థలు ఏర్పాటు చేసేందుకు కేంద్రం కేవలం రూ.546 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇలా కేంద్రం వ్యవహరిస్తే ఏపీ విద్యార్థులు ఎక్కడికి వెళ్లి చదువుకోవాలి? నాలుగేళ్లు అయినా మౌలికవసతులు కల్పించలేదు. అయినా, నాలుగేళ్లు ఓపిగ్గా ఉన్నాం. భాగస్వామ్యంతో నడుస్తున్న ప్రభుత్వమే కదా.. చేస్తారని అనుకున్నాం. అనేకసార్లు ఎంతగా వేడుకున్నాం. అయినా చేయలేదు. రాష్ట్రంలో భాజపాకు ఓట్లు, సీట్లు లేవు గనకే ఇలా వ్యవహరిస్తోంది.

**తెదేపాను దెబ్బకొట్టేందుకే..**

దేశంలో ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఏమీ చేయకపోయినా అన్నీ చేశామని చెబుతోంది. తెదేపాను రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తోంది. ఇప్పటివరకు విద్యా సంస్థల్లో మౌలికవసతులు అభివృద్ధి చేయలేదు. కొత్త ఆర్థిక మంత్రి కొత్త సినిమా చూపిస్తున్నారు. ఆ రోజు సభలో ఏం జరిగిందో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ స్పష్టంగా చెప్పారు. భాజపాలో నేతలు కూడా ఐదేళ్లు కాదు.. పదేళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని అడిగారు.

**నిరూపిస్తే రాజీనామా చేసి పోతా**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వొద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పిందని రుజువు చేస్తే నేను ఇప్పుడే పదవికి రాజీనామా చేసి పోతా. ఎక్కడ చెప్పారో చూపించమనండి. తెదేపా ప్రభుత్వం యూటర్న్ తీసుకుందంటున్నారు. దేశంలో ఏ రాష్ట్రానికీ ఇకపై ప్రత్యేక హోదా ఇవ్వబోమని, దానికి సమానమైన ప్రయోజనాలు చేకూరుస్తామని అన్నారు గనకే ఆనాడు ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నాం. ఇప్పటికి రెండేళ్లు గడిచినా ఒక్క పైసా కూడా మాకు రాలేదు. మా సీఎం చంద్రబాబు 29 సార్లు దిల్లీకి వెళ్లి కాళ్లరిగేలా తిరిగితే ఒక్కపైసా కూడా విదల్చకుండా ఇప్పుడు యూటర్న్ తీసుకున్నామంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగే వరకు వదిలిపెట్టం. ఏపీ ప్రజలంటే ఎందుకింత నిర్లక్ష్యం? తమ భాగస్వామ్య పక్షంగా ఉన్న తెదేపా పాలిస్తున్న ఏపీకి ప్రధాని ఒక్కసారైనా వచ్చారా? ఏపీకి రాకుండా అమెరికాకు నాలుగేసార్లు పోతారా? భాజపా ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు ఎన్నిసార్లు వెళ్లారు?

**ప్రజలకు అన్యాయం చేయొద్దు**

భయంతోనే చంద్రబాబును లక్ష్యంగా చేసుకొని రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. చంద్రబాబుతో ఏదైనా ఉంటే రాజకీయంగా చూసుకోండి. అంతేగాని రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఇలా వ్యవహరించడం సరికాదు. హోదా ఇవ్వాలంటే అది ఉండాలి.. ఇది ఉండాలని ఇప్పుడు పీయూష్ గోయల్ అంటున్నారు. తిరుపతికి వచ్చి ప్రధాని చెప్పినప్పుడు ఆయనకు తెలీదా? న్యాయం జరిగే వరకూ మేం వదిలే ప్రసక్తే లేదు అని సీఎం రమేశ్ కేంద్రం వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# వైఎస్ఆర్‌సిపి బంద్ ప్రశాంతం

## పలువురు నాయకులు అరెస్టు



తాళ్లరేవు: వైఎస్ఆర్ సిపి నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది మంగళవారం ఉదయం వైఎస్ఆర్ సిపి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపుతో వివిధ వాణిజ్య, వర్తక షాపులు బంద్‌కు మద్ధతు తెలుపుతూ స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సులు డిపోకు పరిమితం కావడంతో బస్‌లు ఎక్కడా కనబడలేదు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. వైఎస్ఆర్‌సిపి, నాయకులు, కార్యకర్తలు జెండాలు చేతబూని మోటార్ సైకిలు ర్యాలీ నిర్వహిస్తూ జాతీయ రహదారిలో సుబ్బారెడ్డి దిమ్మవద్ద, సుంకర పాలెంలో 4 వీధుల జంక్షన్‌లో రాకపోకలను స్థంభింపచేశారు.

మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లాడి భైరవమూర్తి, ఆర్. గంగాధర్, పి. శివన్ నారాయణ, ఆర్. మల్లేశ్వరి, డి. జగదీశ్వరరావు, డి. శ్యామల్‌సాగర్, డి. బుజ్జి బాబు, తిల్లపూడి నాగేశ్వరరావు, వందలాదిమంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పదవికి కిరణ్‌బేడి అనర్హురాలు

యానాం: పుదుచ్చేరి శాసనసభ ఆమోదించిన బడ్జెట్‌ను అప్రక్రియేషన్ బిల్లును లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి తిరస్కరించడం ఆ పదవికి అనర్హురాలని అన్నా డిఎంకె పార్టీ శాసనసభ పక్ష నేత ఎ. అంబల్గన్ డిమాండ్ చేశారు.

శాసన సభలో ఆమోదించిన బడ్జెట్‌ను కేంద్రం విచార ణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అసెం బ్లీ బిల్లును పాస్‌చేసిన తరువాత తిరస్కరించడం అంటే ఆ పదవికి కిరణ్‌బేడి అనర్హురాలన్నారు. అసెంబ్లీ ఎన్ని రోజులు జరపాలనేది స్పీకర్ నిర్ణయమని దీనిలో జోక్యం చేసుకోవడానికి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఎలాంటి హక్కులేదన్నారు. నామినేట్ ఎమ్మెల్యేల వ్యవహారానికి బిల్లుకు ఏవిధమైన సంబంధంలేదన్నారు. గవర్నర్ పదవి నుండి కిరణ్‌బేడీని తొలగించాలని రాష్ట్రపతికి కేంద్ర హెూంశాఖకు ఫిర్యాదుచేయనున్నట్లు ఆయన తెలిపారు

## తగరపువలస, భీమిలిలో బంద్ ప్రశాంతం

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఆంధ్రాలో సి.ఎం, కేంద్రంలో ఎన్డీయే సర్కార్‌లకు నిరసనగా వైకాపా అధ్యక్షు లు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు భీమిలి డివిజన్ వైకాపా పార్టీ నాయకులు అక్కరమాని వెంకటరావు ఆధ్వర్యంలో తగరపువలస, భీమిలి లో మంగళవారం బంద్ నిర్వహించారు. తెల్ల వారు జాము నుంచే వైకాపా పార్టీ శ్రేణులు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు,అని నినాదాలు చేస్తూ రోడ్డు పై బస్సులు వెళ్ళనివ్వకుండా అడ్డంగా బైఠాయించారు. వ్యాపారసంస్థలు, గవర్నమెంట్, ప్రైవేట్ విద్యాసంస్థలు, బ్యాంక్ లు స్వచ్ఛందంగా మూసివేశారు. ఇంకా ఈ బంద్‌లో వైకాపా పార్టీ నాయకులు, ఎస్ కరుణాకర్ రెడ్డి, పి.ఎర్రయ్య రెడ్డి, వాసుపల్లి. కొండబాబు, అల్లిపిల్లి.నరసింగరావు, చెల్లూరి గౌరినాయుడు, కదిరి ఎల్లాజీ, గుండాసు. మధునాయుడు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సమీక్ష

భీమునిపట్నం : నీతి అయోగ్,రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శిక్షణాసంస్థ ప్రజాప్రతినిధులకు, స్వయం సహాయక సభ్యులకు స్థానిక ఎమ్డీవో కార్యాలయంలో ఎం.పి.పి. యరబాల.కృష్ణవేణి ఆధ్వర్యంలో భీమునిపట్నం ఆనందపురం, పద్మనాభం, మండలాల వారికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి.పి. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలు సరిగా అమలు అవుతున్నాయో లేదో చూడాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి అందేటట్లు చూడాలని అన్నారు. ఒంటరి మహిళలు, వికలాంగులు వారిని గుర్తించి ఫించన్లు సరిగా అందేటట్లు చేయాలని కోరారు. అంతే కాకుండా రేషన్ సరుకులు సక్రమంగా అందేవిదంగా ఉండాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్డీవో కె.హరిప్రసాదరావు, జడ్పీటీసీ సరగడ. అప్పారావు, ఆనందపురం ఎం.పి.పి.వరలక్ష్మి, విస్తరణాదికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మరిడమ్మ ఉత్సవాలు

భీమునిపట్నం : భీమిలి పట్టణ నాలుగు కులాల ఆరాధ్య దేవత శ్రీ మరిడమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం అర్ధరాత్రి తోలేళ్ల ఉత్సవంలో 20 కి పైగా వివిధ రకాల నేల, బండ్ల వేషములు, బాణసంచా కాల్పులతో గణంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో 25 అడుగుల అమ్మవారి ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంగళవారం తెల్లవారునుండి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద వున్న అమ్మవారి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో ప్రశాంతంగా ధర్నా

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరలో వైయస్ఆర్ సిపి టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగిన ధర్నాలో గ్రామంలో ఉన్న స్కూల్స్, బ్యాంకులు, దుకాణాలను వైయస్ఆర్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గం కో.ఆర్డినేటర్ పర్వత.పూర్ణచంద్రప్రసాద్ పిలుపు మేరకు బంద్‌ను ప్రశాం తంగా చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి నేత శెట్టిబత్తుల.కుమార్ రాజా మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఇప్పటి ప్రభుత్వం 4 సంవత్సరముల నుండి ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు కాలక్షేపము చేస్తున్నాడని. ఇప్పటికైనా బీజేపీ,టీడీపీ నాయకుల డ్రామాలు ఆపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సరమర్ల.మధుబాబు,బిఎస్వీ ప్రసాద్, బత్తుల.రవికుమార్, గణేశుల.బాబ్జి, కొంపల్లి.అప్పారావు, తాడి.సత్యనారాయణ,`డాల.సతీష్,ఆశిన.శ్రీను, బండారు.అర్జునరావు, బొబ్బిలి.వెంకన్న, వెదురుపాక.మూర్తి, ధారా.వెంకటరమణ, రాయి.శ్రీనివాస్, తాటిపాక.కృష్ణ, ఆర్లి.సూరిబాబు, మెరపల.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

### ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. విశాఖ దక్షిణం, 25వ వార్డు, ఎంవిడిఎం పాఠశాల ఎదురుగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారించడం కోసమే ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చారామిరెడ్డి, వాసుపల్లి దానేష్, కొల్లి సింహాచలం, తిత్తి సాయిబలరాం, మైలపల్లి శ్రీను, రహీంతుల్లా, హనీఫ్, బాబ్జీ, కోటం శెట్టి కోటేశ్వరరావు, గుంపిన అప్పలరాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం

పెద్దాపురం : వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పెద్దాపురం, సామర్లకోట పట్టణాలలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. హెూటళ్లు, పెట్రోల్ బంకులు, చిన్న వ్యాపారస్థులు కూడా బంద్‌ను పాటించారు. కార్యకర్తలు ఇటీవల వైఎస్ఆర్‌సిపిలో చేరిన ప్రముఖ పారిశ్రామిక వేత్త దేవలూరి దొరబాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని పెద్దాపురం, సామర్లకోట పట్టణాలలో నిర్వహించారు. ముఖ్యంగా జగన్ స్థానికంగా ప్రముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉండటంతో జనసందోహం పెరిగిపోయింది. పోలీసులు పగ్బందీ పహారా ఏర్పాట్లు చేశారు. అయితే జగన్ మంగళవారం ఎవ్వరిని కలవడానికి అనుమతించలేదు. వివిధ ప్రాంతాల నుండి అభిమానులు ఆశేషంగా తరలివచ్చారు. మొత్తంమీద బంద్ ప్రశాంతంగా ముగిసింది.

## వ్యాధులపట్ల అప్రమత్తంగా మెలగాలి

తాళ్లరేవు: సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా మెలగాలని తాళ్ళరేవు సిహెచ్‌సి వైద్యులు ఎ. శ్రీనివాసు, తెలిపారు. నీలపల్లి చెక్‌పోస్టు సమీపంలో సిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ వి. మల్లేశ్వరి ప్రారంభించారు. వైద్యులు సాయినందన రెడ్డి, 75 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. గ్రామంలో ఇంటింటికి వైద్య సిబ్బంది తిరిగి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జ్వరం, తలనొప్పి, వాంతుల వంటి సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి నేరుగా రావాలన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలలో ఉండే నీటి నిల్వలను తొలగించేలా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో వి. విజయలక్ష్మి, కాటాడి రమేష్, వి. సుజాత, రేవు సుజాత, టిఎస్ రాజేశ్వరి, బి. శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## టైటిల్‌లాక్ గేట్లు మూసివేత

యానాం: గోదావరికి ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీవర్షాలతో సముద్రంలోకి నీటి విడుదలచేస్తున్న నేపధ్యంలో వరద ఉధృతి దృష్ట్యా యానాం వద్ద టైటిల్ లాక్ గేట్లను ఇరిగేషన్ అధికారులు మూసివేశారు. గౌతమీ గోదావరిలో వరదనీటి మట్టం జిఎంసి బాలయోగి వారధి వద్ద 6.50 అడుగులు ఉంది. కోరంగి ఆత్రేయ నదిలోకి వరదనీటి ప్రవాహం అధికమవుతుండటంతో రోజూ కురుస్తున్న వర్షాల కారణంగా వరిచేలలో నీరు ఇంకడంలేదని యానాం, తాళ్లరేవు, కాజులూరు ప్రాంతాల రైతులు దవళేశ్వరం ఇరిగేషన్ అధికారులకు టైటిల్‌లాక్ గేట్లు మూసివేయాలని ఫిర్యాదుచేశారు. దీంతో కోరంగి నది ముఖ ద్వారం వద్ద టైటిల్ లాక్ గేట్లు దించితే వరద నీరు లోనికి రావడం నిలిచిపోయి పొలాలో నీరు దిగడానికి వీలవుతుంది. జలవనరలశాఖ ఉద్యోగులు లాక్‌ను దించివేశారు.

## అన్నా క్యాంటిన్‌కు శంకుస్థాపన



అమలాపురం : అమలాపురం పురపలక సంఘ పరిధిలో 24వ వార్డు సర్యులరు బజారు గ్రంధాలయము ప్రక్కన ప్రభుత్వ నిధులతో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిక్కాల వినాయకరావు అధ్యక్షతన శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమమునకు గౌరవ వైస్-చైర్ పర్సన్ పెచ్చెట్టి విజయలక్ష్మి గారు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్ మెట్ల రమణబాబు, వార్డు సభ్యులు, కో-ఆప్టెడ్ మెంబర్లు మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, తెలుగుదేశం పార్టీ చీఫ్ విప్ నల్లా స్వామి, టి.డి.పి. నాయకులు అల్లాడ సోంబాబు, పురపాలక సంఘ కమీషనరు సిహెచ్.వి.వి.ఎస్. బాపిరాజు, డి.ఇఇ, కె. అప్పలరాజు, పురపాలక సంఘ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## 26న వాహనాలు వేలం

కాకినాడ : రవాణాశాఖ ఆధ్వర్యంలో క్రమ రాహిత్యములకు నిర్భందించిన వాహనాలను ఈనెల 26న కాకినాడ ఎపిఎస్ఆర్‌టిసి డిపోలో బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రాంతీయ రవాణా అధికారి అశోక్‌కుమార్ ప్రసాద్ తెలిపారు. టాక్స్ బకాయిలు, ఫిట్నెస్, పర్మిట్లు సరైన రికార్డులు చూపని వాహనాలను సీజ్ చేసి స్థానిక ఎపిఎస్ఆర్‌టిసీలో నిర్భందించడం జరిగిందన్నారు. వీటి యజమానులకు, ఫైనాన్స్ కంపెనీలకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినా వారు స్పందించకపోవడంతో వీటిని స్క్రాప్ వాహనా లుగా బహిరంగ వేలం వేయడం జరుగుతుం దన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనేందుకు ఆశక్తి ఉన్నవారు రెండు రోజులు ముందుగా వాహన ములను చూసుకొని వేలం జరుగు రోజున రూ.2 వేల 2వందలు డిపాజిట్ చేయాలన్నారు. ఈ డిపాజిట్ వేలంతర్వాత తిరిగి చెల్లించబడు తుందన్నారు.అలాగే వేలంలో పాల్గొనే వారు వ్యక్తి సర్వీసు చార్జీ నిమిత్తం రూ.2వందలు చెల్లించాల న్నారు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదన్నారు. వేలంపాటలో వాహనం పొందినవారు సంబంధి త జిఎస్టీ చెల్లించాలన్నారు. అలాగే స్క్రాప్ వాహ నాలకు ఎటువంటి రికార్డులు ఇవ్వబడవన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వి అర్ ఏ మృతి

దేవరాపల్లి : మండలంలోని తామరబ్బా వి అర్ ఏ సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందినట్లు ఎస్ఐపి .నరసింహమూర్తి తెలిపారు. తామరబ్బ గ్రామనికి చెందిన వి అర్ ఏ దుంబారి సన్యాశిరావు (52 )సోమవారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ విధులు నిర్వర్తించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదానికి గురై అపస్మారకస్థితిలోకి చేరుకున్న ఆయన్ను మెరుగైన చికత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాపు చేస్తునట్టు ఎస్ ఐ తెలిపారు.

# పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించాలి

## ఇన్‌చార్జ్ కమీషనర్ బసంత్ కుమార్



భీమునిపట్నం: భీమిలి,తగరపువలస డివిజన్ లలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహిం చాలని ఇన్ చార్జ్ కమీషనర్ బసంత్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన భీమి లిలో పర్యటించారు. భీమిలి లైట్ హౌస్ నుంచి మెయిన్ రోడ్, గొల్లవీది, పెద్దబజార్ నెహ్రు వీది, గంటస్తంభం, ఎల్.బి.ఎస్. మార్కెట్ ,సెయిం టాన్స్ స్కూల్ రోడ్ పర్యటించి పలుసూచనలు చేశారు. మెయిన్ రోడ్‌లో పారిశుధ్యం ఏడున్నర దాకా ప్రారంభించకుండా ప్రక్క వీదులలో చెయడంపై ప్రశ్నించారు, అదేవిదంగా గొల్లవీది కూడలిలో చెత్త పోగులు ఉండాన్ని గమనించి డస్ట్ బిన్స్ లేవా అని అడగగా లేవని ఇంకా సరఫరా కావాలని తెలపడంతో సి.ఎం.హెచ్.ఓ హేమంత్‌తో ఇన్ చార్జ్ కమీషనర్ బసంత్ కుమార్ ఫోన్‌లో మాట్లాడి డస్ట్ బిన్ పరిస్థితిని కనుగొన్నారు. మూడు రోజులలో భీమిలి జోన్‌కు ఎనబై డస్ట్ బిన్ లు అందజేస్తామని సి.ఎం.హెచ్. ఓ చెప్పారు. ఒక సారి భీమిలి సందర్శించి పారిశు ధ్యం మెరుగు పడేలా చూడాలని అదేశించారు. ప్రజా మరుగుదొడ్లు సక్రమంగా లేవని డ్రైన్లు రహదారులు పరిశుభ్రత పాటించడం లేదని స్థానికులు తెలుపుగా మొత్తం 26 మరుగు దొడ్లకు నీటి సరఫరా లైటింగ్ తదితర వాటిని మెరుగు పరచి ప్రజలకు వినియోగ పడేలా తీర్చి దిద్దాలని, నలబై ఎనిమిది గంటలలో మరామ్మ తులు నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

కాలువల్లో పూడికలు తీయక పోవడం వల్ల మురుగు నీరు ప్రవాహానికి ఆటం కం కలుగుతొందని కాలువలకు మరామ్మతులు నిర్వహించాలని కోరారు.

అలాగే డెంగ్యూ, మలేరియా వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలని జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ కు అదేశించారు. పరిసరాల పరిసుబ్రత జి.వి.ఎం.సి. ప్రజారోగ్య విభాగానిదే కాదని, ప్రజలు ఇంటా భయటా పరిశుభ్రత పాటించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ రవి, మేస్త్రి పోలరావు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార భాష వాడకంలో

# బ్యాంక్ ఆఫ్ బరోడాకు ప్రధమ బహుమతి



విశాఖపట్నం : పబ్లిక్ సెక్టర్స్ బ్యాంక్స్ నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కేటగిరిలో 2017-18 సంవత్సరానికిగాను అధికార భాష హిందీ వాడ కంలో బ్యాంక్ ఆఫ్ బరోడాకు ప్రథమ బహుమతి మరియు షీల్డ్‌ను టౌన్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ బ్యాంక్స్ (టోలిక్ బ్యాంక్స్) ప్రకటించింది. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ కార్యాల యం వైశాఖి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన అర్థ సంవ త్సర మీటింగ్‌నందు డిపార్టుమెంట్ ఆఫ్ అఫీషి యల్ లాంగ్వేజ్, మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ ఎఫైర్స్, బెంగుళూరు డిప్యూటీ డైరెక్టర్ టెక్ చంద్ టోలిక్ బ్యాంక్స్ నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా, రీజినల్ హెడ్ అండ్ జనరల్ మేనేజర్ ఎంవి శేషగిరిరావు అవార్డును మరియు షీల్డ్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కారణమైన తమ ఉద్యోగులందరికి తన అభినం దనలు తెలిపారు. ఇందులో అన్ని బ్యాంకులకు సంబంధించిన అధికార భాష అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక హోదా బంద్ సంపూర్ణం

కాకినాడ(కాజులూరు): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో తెలుగుదేశం, బిజెపిల మోసపూరిత వైఖరిని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కాజులూరు మండలంలో సంపూర్ణంగా జరిగింది. మండల వాణిజ్య కేంద్ర మైన గొల్లపాలెంలో దుకాణాలూ, విద్యా సంస్థ లూ, బాంకులూ బంద్‌ను పాటించాయి. స్థానిక ఆటోలు తిరగలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బంద్‌లో పాల్గొన్నారు. పార్టీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యనమదల మురళీ కృష్ణ మాట్లాడుతూ హోదాకోసం తొలి నుండీ జగన్ చిత్తశుద్ధితో పోరాడారన్నారు. పార్టీ లోక్‌సభ సభ్యుల రాజీనామా, ఆమరణ దీక్షలతో పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారన్నారు. అనంతరం కాజులూరు కూడలి నుండి బైక్ ర్యాలీగా కాజులూరు చేరి మండల కేంద్రంలో బంద్‌లో పాల్గొన్నారు. మండల రెవిన్యూ కార్యా లయానికి చేరుకొని తహశీల్దార్ ఎస్.పోతు రాజుకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు టి. వాసురెడ్డి, యన మదల గీత, పోతురాజు బాబూరావు, గుబ్బల ఏసురాజు, సన్నపు కుమారస్వామి, వనుం వెంకట సుబ్బారావు, మోకన శ్రీనివాస్, మాత మురళి, పి. సూర్యచంద్ర రావు, టేకుమూడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ సేవలు మరువరానివి



రావులపాలెం: ఉభయగోదావరి జిల్లాలు సస్యశ్యామలంగా, పచ్చగా ఉన్నాయంటే అపర భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ కృషే అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల సర్ ఆర్థర్ కాటన్ విగ్రమానికి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలు వరదల వల్ల కరువు కాటకాలతో విలవిలలాడుతూ ఉండేవని, సర్ ఆర్థర్ కాటన్ దవిళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించేందుకు అహర్నిశలు కృషి చేసి ప్రజల ఆర్థిక, జీవనగతులను మార్చివేసారని, గోదావరిని ప్రాణహితగా మార్చిన అపర భగీరధుడిగా రెండు జిల్లాల ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, బొక్కా ప్రసాద్, గన్నవరపు వెంకటేశ్వరరావు, బొక్కా వెంకటలక్ష్మి, చల్లా ప్రభాకరరావు, నాగిరెడ్డి, గొల్లపల్లి డేవిడ్, గుత్రాల నాగభూషణం, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.